www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 323 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Friday, March,6, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## యుద్ధంతో సమస్యలు

# పరిష్కారం కావు...

- చర్చలు, దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం అని ఉద్ఘాటన
- ఉగ్రవాద నిర్మూలనే ఇరువురి ఉమ్మడి లక్ష్యం అని ప్రకటన
- వలసలు, మొబిలిటీపై భారత్, ఫిన్లాండ్ కీలక ఒప్పందం
- విద్యా రంగంలో పరస్పర సహకారానికి నిర్ణయం
- ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు



**న్యూఢిల్లీ,మార్చి,05:** ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో భారత్ మరోసారి శాంతి మంత్రం జపించింది. కేవలం సైనిక చర్యలతో ఏ సమస్యా పరిష్కారం కాదని, చర్చలు, దౌత్యమే సరైన మార్గమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. గురువారం నాడు ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో నెలకొన్న ఘర్షణలను ముగించేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ మద్దతు ఇస్తుందని మోదీ హామీ ఇచ్చారు. చట్టం, న్యాయం, ప్రజాస్వా మ్య విలువలపై భారత్, ఫిన్లాండ్‌లకు ఒకే రకమైన అభిప్రాయం ఉందని ఆయన తెలిపారు. ప్రస్తుతంప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్క రించడా నికి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవసరమని ఇరువురు నేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. ఉగ్రవాదాన్ని అన్ని రూ పాల్లోనూ నిర్మూలించడమే తమ ఉమ్మడి లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ 'ఐరన్‌మ్యాన్ ట్రయాథ్లాన్' పూర్తి చేయడాన్ని ప్రస్తా విస్తూ మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



## రాజ్యసభకు

# నితీశ్ నామినేషన్

### హాజరైన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా

పాట్నా,మార్చి5 : బీహార్ సీఎం నితీశ్ కుమార్ గురువారం రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీ కార్యదర్శి ఖ్యాతి సింగ్ కా ర్యాలయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అ మిత్ షా సమక్షంలో జేడీయూ చీఫ్ నితీశ్ కుమార్ నామినేషన్ పేపర్లను అందజేశారు. రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసినట్లు నితీశ్ తన ఎక్స్‌లో వెల్లడించారు. ఈ కార్యక్ర మం కోసం అమిత్ షా పాట్నాకు వచ్చారు. ఆయనకు సిఎం నితీశ్ స్వాగతం పలికారు. బీహార్‌కు అత్యధిక కాలం సీఎంగా బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తిగా నితీశ్ రికార్డు క్రియేట్ చేశారు. అయితే రాజ్యసభలో సభ్యుడు కావాలన్న కాంక్ష ఉన్నట్లు ఆయన తెలిపారు. నితీశ్ తన అభిప్రాయాన్ని ఎక్స్‌లో వ్యక్తం చేశారు. బీహార్ రాజకీయాల్లో పెను మార్పులు జరగ నున్నట్లు ఆయన చెప్పారు. ఇక నితీశ్ కుమారుడు నిషాంత్.. డిప్యూటీ సీఎం బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. రెండు దశాబ్దాల పాటు తనపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని ఉంచారని, దీని ఆధారంగానే బీహార్‌కు సేవ చేశానని, మీ నమ్మకం, మద్దతుతోనే బీహార్‌ను కొత్త అభివృద్ధి కోణం వైపు తీసుకెళ్లినట్లు చెప్పారు.

## గోదావరి పుష్కరాల కోసం 9 మందితో..

# తెలంగాణ కేబినెట్ సబ్ కమిటీ..



**- కమిటీ చైర్మన్‌గా మంత్రి శ్రీధర్ బాబు..**
**కన్వీనర్‌గా దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి**
**- 2027 జూలై 23 నుంచి**
**ప్రారంభం కానున్న గోదావరి పుష్కరాలు**
**- ప్రధాన ఆలయాలు, ఘాట్ల వద్ద శాశ్వత ఏర్పాట్లు**
**చేయాలని సీఎం రేవంత్ ఆదేశం**

**హైదరాబాద్,మార్చి,05:** తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న గోదా వరి పుష్కరాలకు (2027) ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లు ప్రారంభిం చింది. 'దక్షిణ కుంభమేళా'గా పిలిచే ఈ మహా క్రతువు నిర్వహణ, ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది మంది సభ్యులతో కూడిన కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పి.సుదర్శన్ రెడ్డిలను నియమించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అవసరాన్ని బట్టి గోదావరి తీర ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రత్యేక ఆహ్వానితు లుగా సమావేశాలకు పిలవనున్నారు. త్వరలోనే కమిటీ సమావేశమై సిఫార్సులను అందజేయనుంది.

## రాజ్యసభ అభ్యర్థులుగా అభిషేక్ సింఘ్వీ,వేం నరేందర్‌రెడ్డి

# నామినేషన్ దాఖలు



**హైదరాబాద్,మార్చి,05:** తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థులుగాఅభిషేక్ మను సింఘ్వీ వేం నరేందర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో రిటర్నింగ్ అ ధికారి ఉపేందర్ రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజేశారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో వీరు నామినేషన్లు దాఖలు చేయగా ఈ కార్యక్ర మానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మరికాసేపట్లో మరో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్న ట్లు సమాచా రం. కాగా రాష్ట్రం నుంచి రెండు స్థానాల భర్తీ కోసం నోటిఫికేషన్ రిలీజ్ కాగా ఒక స్థానానికి సిట్టింగ్ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకే అవకాశం కల్పించగా రెండో స్థానా నికి సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. ఆ మేరకు ఇవాళ ఉదయం కాంగ్రెస్ అధిష్టానం తమ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించింది.




## కవిత నోట 'జై ఆంధ్ర' నినాదం..

### కొత్త పార్టీపై తిరుపతిలో కీలక వ్యాఖ్యలు

**అమరావతి,మార్చి,05:** తెలంగాణ రాజకీయాలలో కల్వకుంట్ల కవిత నూతన పార్టీ అంశం ఆసక్తిగా మారింది. త్వరలోనే కొత్త పార్టీని అనౌన్స్ చేస్తానని ఇప్పటికే ఆమె ప్రకటించారు. తెలంగాణ అస్తిత్వంతో బలమైన శక్తిగా వచ్చేందుకు ఆమె ప్లాన్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా కవిత నోట జై ఆంధ్రమాట రావడం రాజకీయవర్గాల్లో ఆసక్తిని రేపుతోంది. తిరుపతి పర్యటనకు వెళ్లిన కవిత రేణిగుంట విమానాశ్రయంలో మాట్లాడుతూ జై ఆంధ్ర అంటూనినాదం చేశారు. ఆంధ్రాలో ఉన్నమా శ్రేయోభిలాషులు, మా మేలు కోరే వారంతా వచ్చి స్వాగతం పలికారు వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మేము ఏర్పాటు చేయబోయే పొలిటికల్‌పార్టీకి స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నానన్నారు. తప్పుడు కేసుపెట్టి నన్ను నాలుగేళ్లుగా వేధింపులకు గురి చేశారని సత్యం నా వైపు ఉండటం, దేవుడి దయతో ఆ కేసును కోర్టు డిశ్చార్జ్ చేసిందని కవిత అన్నారు. వేంకటేశ్వర స్వామి అంటే మాకు ఎంతో నమ్మకం అని కోర్టు కేసులో క్లీన్ చీట్ రావడంతో కాలి నడకన స్వామివారిని దర్శించుకోవాల్సిన మొక్కు ఉందన్నారు.

# ఖమేనీ మృతిపై తొలిసారి స్పందించిన భారత్..!



**న్యూఢిల్లీ,మార్చి,05:** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతి పై భారత్ తొలిసారి స్పందించింది. ఈ సందర్భంగా ఖమేనీ మృతికి సంతాపం ప్రకటించింది. ఢిల్లీలోని ఇరాన్ ఎంబసీకి భారత విదేశాంగ శాఖ కార్యదర్శి మిశ్రి వెళ్లి అధికారికంగా సంతాప సందేశం రాసిచ్చారు. అంతకుముందు ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణంపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురువారం కీలక స్పందన తెలియజేశారు. ఏ రకమైన వివాదాన్నైనా పరిష్కరించుకోవడానికి 'చట్టబద్ధ పాలన, చర్చలు మరియు దౌత్యం' సూత్రాలే అత్యవసరమని ఆయన ఉద్ఘాటించారు. కేవలం సైనిక పోరాటాల ద్వారా మాత్రమే ఏ సమస్యకూ పరిష్కారం లభించదని ఆయన స్పష్టం చేశారు.




### తెలంగాణలో వాతావరణ మార్పులు

## మూడో వారంలో పిడుగులతో

# కూడిన వర్షాలు!

**హైదరాబాద్,మార్చి5:** తెలంగాణలో మార్చి నెల చివరలో అకాలవర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వెదర్ మ్యాన్ వెల్లడించారు. ఈ నెల మధ్యలో అంటే 18,19 తర్వాత ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురు స్తాయని హెచ్చరించారు. అయితే అప్పటివరకు ఎండలు ఇదే స్థాయిలో కొనసాగుతాయని వెదర్ మ్యాన్ చెప్పారు. ఈస్ట్ తెలంగాణ జిల్లాల్లో ఏకంగా 39 నుంచి 41 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. హైదరాబాద్‌లో 36 నుంచి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించారు.

# విధ్వంసం చేయకుండానే మూసీ సుందరీకరణ పనులు చేయవచ్చు



### బీఆర్ఎస్ హయాంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామన్న కేటీఆర్

**హైదరాబాద్,మార్చి,05:** ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని నిరూపించామన్న కేటీఆర్ సుందరీకరణ పనులు తమకు అప్పగిస్తే రూ.16 వేల కోట్లకే చేసి చూపిస్తామని సవాల్ విధ్వంసం చేయ కుండా, ఎవరి ఇళ్లు కూల్చకుండా కూడా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేయవచ్చని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీ పరివాహక ప్రాంతంలో ఐదున్నర కిలోమీటర్ల పొడవున సుందరీకరణ పనులు చేశామని గుర్తు చేశారు. ప్రజల ఆస్తులకు నష్టం చేయకుండా అభివృద్ధి చేయవచ్చని చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్ నగరంలోని నాగోల్‌లో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్టీపీ)ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని మండిపడ్డారు.

## నేటి నుంచి ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక

హైదరాబాద్,మార్చి5: ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 6 నుంచి 15 వరకు పది రోజులపాటు అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిం చనున్నట్టు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ తెలిపింది. నేటి నుంచి ఈ డ్రైవ్ కొనసాగనుంది. గ్రామీణ స్థాయిలో ప్రభు త్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, పరిశుభ్రత, పాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగాకార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నది. ఈ మేరకు స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్‌కు మార్ బుధవారం ఉత్వర్వులు జారీ చేశారు. పది రోజుల కార్యక్ర మాల పర్యవేక్షణకు ప్రత్యేక నోడల్ సెల్ ను ఏర్పాటు చేయాలని, ప్రతిరోజూ పురోగతి నివేదికను ప్రభు త్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

# అన్నపురెడ్డిపల్లిలో చెత్త సేకరణ ట్రాక్టర్‌కు సౌండ్ సిస్టం లేదు -- పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

## - నెలరోజులుగా రిపేర్ పేరుతో ఆలస్యం-

## సమాచారం లేక చెత్త ఇవ్వలేకపోతున్న గ్రామ ప్రజలు

అన్నపురెడ్డిపల్లి, మార్చి 5, (ప్రజాదర్బార్) గ్రామాలలో పరిశుభ్రత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెత్త సేకరణ కార్యక్రమం అన్నపురెడ్డిపల్లి గ్రామంలో సరైన విధంగా అమలవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం గ్రామపంచాయతీ ట్రాక్టర్ గ్రామమంతా తిరిగి తడి, పొడి చెత్తను సేకరించే కార్యక్రమం నిర్వహిస్తుండగా, ట్రాక్టర్‌కు అమర్చిన సౌండ్ సిస్టం పనిచేయకపోవడంతో ప్రజలకు సమాచారం తెలియక ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. గతంలో ట్రాక్టర్ గ్రామంలో తిరుగుతున్నప్పుడు సౌండ్ సిస్టం ద్వారా "తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇవ్వండి" అని ప్రకటించడంతో గ్రామస్తులు ముందుగానే చెత్తను తీసుకొచ్చి ఇవ్వగలిగేవారని తెలిపారు. అయితే ప్రస్తుతం సౌండ్ సిస్టం పనిచేయకపోవడంతో ట్రాక్టర్ ఎప్పుడు వస్తుందో ప్రజలకు తెలియడం లేదని గ్రామస్తులు అంటున్నారు. ఇటీవల అన్నపురెడ్డిపల్లి మెయిన్ సెంటర్ రోడ్డులో రోడ్డు నిర్మాణ పనులు, సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతుండటంతో వాహనాల హార్న్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితిలో ట్రాక్టర్ హార్న్ వినిపించినా అది చెత్త సేకరణ ట్రాక్టర్‌దేనా లేదా ఇతర వాహనమో ప్రజలకు తెలియకపోవడంతో ట్రాక్టర్ వచ్చి వెళ్లిపోయినా చెత్త ఇవ్వలేకపోతున్నామని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ఒక నెల క్రితం గ్రామపంచాయతీ కార్యదర్శిని ప్రజా జ్యోతి ప్రతినిధి ప్రశ్నించగా "కొంచెం రిపేర్ ఉంది, రెండు రోజుల్లో సరిచేస్తాం" అని చెప్పారని తెలిపారు. అయితే ఇప్పటివరకు సౌండ్



సిస్టం మరమ్మతు చేయకపోవడంతో గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మార్చి 3న ట్రాక్టర్ డ్రైవర్‌ను అడిగితే "డెక్ ఇంకా బాగుపడలేదు, మాకు కార్యదర్శి ఎలాంటి సౌండ్ సిస్టం ఏర్పాటు చేయలేదు" అని తెలిపినట్లు సమాచారం. ఈ సమస్య పూర్తిగా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వల్లనే కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెంటనే స్పందించి సౌండ్ సిస్టంను మరమ్మతు చేయించి చెత్త సేకరణ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించేందుకు సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ...జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్,మార్చి 5(ప్రజాదర్బార్, ప్రతినిధి) పట్టణ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నిర్మల్ పట్టణంలోని బుధవార్ పెట్ 38 వ వార్డులో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు వీధుల గుండా తిరుగుతూ రోజువారీగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు, త్రాగునీటి వసతి, తదితర సౌకర్యాలు ఎలా ఉన్నాయో స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడుతూ, వారికి రోజు తాగునీరు అందుతుందో లేదో, పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారో లేదో వారిని అడిగి తెలుసుకున్నారు. వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయేమో అని అడిగారు. ఇండ్లలో తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి, చెత్త వాహనాలకు అందివ్వాలని పేర్కొన్నారు. చెత్తను బయట పారివేయరాదని సూచించారు. ఎవరికైనా సమస్యలు కలిగితే వెంటనే అధికారుల, కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అధికారులతో మాట్లాడుతూ... ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ మెరుగైన మౌళిక వసతులను కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లు దృష్టికి వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. వేసవికాలం ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు తప్పనిసరిగా చెత్త వాహనాలను



అన్ని వీధులలోకి తీసుకురావాలని వివరించారు. ప్రతిరోజు సమయానికి త్రాగునీరు సరఫరా చేయాలని తెలిపారు. అవసరమైన చోట డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మిస్తూ, అవసరమైన వాటికి మరమ్మతులు చేయాలని చెప్పారు. డ్రైనేజీలలో తీసిన పూడికల చెత్తను ఎప్పటికప్పుడు తీసివేయాలని తెలిపారు. ఈ వార్డు పర్యటనలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, తహసిల్దార్ రాజు, వార్డు కౌన్సిలర్ నాందేడపు అన్నపూర్ణ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో మార్చి 15న కాన్షీరాం జయంతి సందర్భంగా బీఎస్పీ భారీ బహిరంగ సభ



సిరిసిల్ల టౌన్, మార్చి 5, ప్రజాదర్బార్ ప్రతినిధి : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం జయంతిని పురస్కరించుకుని ఈ నెల 15న సిరిసిల్లలో 5000 మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బీఎస్పీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కోమ్మెట అశోక్ మాట్లాడుతూ, కాన్షీరాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సభ విజయవంతం చేయడానికి ఈ నెల 6న శుక్రవారం సిరిసిల్ల రెండో బైపాస్‌లోని కామాక్షి బ్యాంకెట్ హాల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతం, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియపై ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని బీఎస్పీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రం శేఖర్, జోనల్ చీఫ్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం, నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలకు చెందిన రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా అధ్యక్షులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల వెంకన్న మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కాన్షీరాం చూపిన మార్గంలో నడుచుకుంటూ బహుజన రాజ్యాన్ని సాధించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాలకు చెందిన బీఎస్పీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని నిర్ణయించారు.

# కేజీబీవీలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## ...విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## ... జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్,మార్చి 5(ప్రజాదర్బార్, ప్రతినిధి) జిల్లాలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే లక్ష్యంతో అమలవుతున్న '99 రోజుల ప్రత్యేక ప్రణాళిక' క్షేత్రస్థాయి అమలును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామునే స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ విద్యార్థులతో కలిసి ఉదయపు అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలోని మెస్ నిర్వహణను పరిశీలించి, విద్యార్థులకు వడ్డిస్తున్న



అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. రిజిస్టర్లు, స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖి సంభాషించి వారికి అందుతున్న వసతులు, విద్యా బోధన, ఇతర సమస్యలపై ఆరా తీశారు. ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం ఉపాధ్యాయులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం ప్రదర్శించినా, సమయపాలన పాటించకపోయినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందాలని అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసీల్దార్ రాజు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మద్దూర్ మున్సిపల్ చైర్మన్ గా

# దిలీకర్ సరస్వతి పదవి స్వీకరణ

మద్దూరు: మున్సిపాలిటీ మార్చి 5 (ప్రజా దర్బార్) మద్దూరు: మున్సిపాలిటీ చైర్మన్ గా, శుక్రవారం దిలీకర్ సరస్వతి మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు, పదవి స్వీకరణ చేయనున్నారు, మున్సిపల్ చైర్మన్ దిలీకర్ సరస్వతి జనార్ధన్, వారు మాట్లాడుతూ, ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సీఎం సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి, మరియు, నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వర్ల విజయకుమార్, దిలీకర్ జనార్ధన్,కోస్గి మార్కెట్ చైర్మన్ ముద్ది బీములు కోస్గి మారి మార్కెట్ డైరెక్టర్లు మద్దూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ లో మద్దూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూళ్ళ నరసింహులు, మాజీ జెడ్పిటిసి సభ్యుడు, రఘుపతి రెడ్డి, అల్లిపూర్, మాజీ సర్పంచ్, కొత్త మాలే రమేష్ రెడ్డి, బూనీడు మహేందర్ రెడ్డి, ఎండి రహీం, ఎండి యాసీన్, ఎండి ఉస్మాన్, పింజరి హుస్సేన్, జంగం బాబు, కుక్కల బాలరాజ్, పల్లె గడ్డ వెంకట్ రాములు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,




# విద్యార్థినులు, మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయాలి:జిల్లా ఎస్పీ

సిరిసిల్ల టౌన్, మార్చి 05, ప్రజాదర్బార్ : విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే నిందితులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. జిల్లాలో మహిళలు, విద్యార్థినుల భద్రత కోసం షీ టీమ్ బృందాలు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయి. విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాల్లో ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి నెలలో షీ టీమ్‌కు వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా 04 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంతో పాటు 06 పెట్టి కేసులు నమోదు చేశారు. మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ కూడా నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు విద్యార్థినులు అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా సోషల్ మీడియాలో పరిచయమయ్యే వ్యక్తులతో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు.




ఎక్కడైనా లైంగిక వేధింపులు, ర్యాగింగ్, ఇవిటీజింగ్ వంటి ఘటనలు ఎదురైతే మౌనంగా ఉండకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని చెప్పారు. విద్యాసంస్థల్లో, పని చేసే ప్రదేశాల్లో లేదా రోడ్డుపై వెళ్లేటప్పుడు ఎవరైనా అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే జిల్లా షీ టీమ్ నంబర్ 8712656425 కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఫిర్యాదు అందిన వెంటనే నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విద్యార్థి జీవితంలో టెన్త్ పరీక్షలు కీలకం



పరకాల ప్రజాదర్బార్ మార్చి5:పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు "మడికొండ బ్రదర్స్" ఆధ్వర్యంలో స్థానిక పరకాల పట్టణంలోని "విద్యాలయ పాఠశాల" విద్యార్థిని, విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలను పురస్కరించుకొని గురువారం ఉదయం వారి తల్లి- తండ్రి "మడికొండ సారమ్మ-పోచయ్య" జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్ -చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ కష్టపడి ఉన్నత చదువులు అభ్యసించి చదివి, పాఠశాలకు,కన్న తల్లిదండ్రులకు, స్వంత ఊరుకు, దేశానికి, సేవ చేసే ప్రతిభవంతులుగా ఎదగాలని, విద్యావంతుడు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా పూజింప బడుతాడని, ప్రతిఒక్కరూ ఉన్నత చదువులు చదివి శాసించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. అలాగే ఒకటో వార్డు మాజీ కౌన్సిలర్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఇది కీలక దశఅని,ఈ సమయంలో సరైన స్టడీ మెటీరియల్, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఏశీతో అవసరమని,విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కోరినారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మడికొండ బ్రదర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గోపి,టీచర్ల బృందం,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో సినీతార నిధి అగర్వాల్ సందడి ఆర్ఎస్ బ్రదర్స్ మెగా షాపింగ్ మాల్ ప్రారంభం

నిజామాబాద్ మార్చ్ 05: ప్రజాదర్బార్ ప్రతినిధి: నిజామాబాద్ లో సినీ తార నిధి అగర్వాల్ సందడి చేసింది. నగరంలోనీ రాష్ట్రపతి రోడ్డు లో గురువారం ఆర్ఎస్ బ్రదర్స్ మెగా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ మహోత్సవం అట్ట హాసంగా నిర్వహించారు. ఆర్ఎస్ బ్రదర్స్ మెగా షాపింగ్ మాల్ డైరెక్టర్లు ఎస్ .రాజమౌళి, పి. వెంకటేశ్వర్లు, టి. ప్రసాద్ రావు లు ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. ఈ ప్రారంభోత్సవ మహోత్సవానికి సినీతర నిధి అగర్వాల్ ముఖ్య అతి థిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మెగా షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ తారను చూడడానికి అభిమానులు పోటెత్తారు. మెగా షాపింగ్ మాల్ లో నూతన వస్త్రాలతో నిధి అగర్వాల్ ఫోటోలు దిగుతూ సందడి చేశారు. నిధి అగర్వాల్ చూడ డానికి అభిమా నులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. హాయ్ హాలో....... నిజామాబాద్ అంటూ అభిమా నులలో జోష్ నింపారు. ఆర్ఎస్ బ్రదర్స్ మెగా షాపింగ్ మాల్ డైరెక్టర్లు ఎస్ .రాజమౌళి, పి. వెంక టేశ్వర్లు, టి. ప్రసాద్ రావు లు మాట్లాడుతూ ప్రారంభోత్సవాన్ని పురస్క రించుకొని ప్రత్యే కమైన ఆఫర్లను అందజే స్తున్నామని



తెలిపారు. ఇందూర్ ప్రజలు ఈ అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని షాపింగ్ మాల్ డైరెక్టర్లు కోరారు.

# షాద్ నగర్ పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన సీతారాం



రంగారెడ్డి 5 మార్చి (ప్రజాదర్బార్):– రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ సిఐ గా కె. సీతారాం గురువారం బాధ్యతలు చేపట్టారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో కందుకూర్ సిఐగా విధులను నిర్వహించిన సీఐ సీతారాం బదిలీపై షాద్ నగర్ పట్టణ సిఐ గా వచ్చారు. 2002 బ్యాచ్ కి చెందిన సిఐ సీతారాం గుంటూరులో ఏసీబీ విభాగంలో అదేవిధంగా నిజామాబాద్ జిల్లాలో వివిధ ర్యాంకులలో పనిచేశారు. ఇక్కడ విధులను నిర్వహించిన పట్టణ సీఐ విజయ్ కుమార్ ను ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ కు అటాచ్ చేస్తు సిపి జి. సుధీర్ బాబు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన సిఐ కి డిఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# షాద్‌నగర్ సీఐ విజయ్ కుమార్‌కు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ ఘన వీడ్కోలు



రంగారెడ్డి 5 మార్చి (ప్రజాదర్బార్):– షాద్‌నగర్ పట్టణ సీఐగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన విజయ్ కుమార్‌కు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. షాద్‌నగర్‌లో సుమారు ఏడాదిన్నర పాటు సీఐగా పనిచేసిన విజయ్ కుమార్ ప్రజలకు మంచి సేవలు అందించారని, శాంతి భద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించారని పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ కొనియాడారు. భవిష్యత్తులో ఆయన ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు, మిత్రులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# వేం నరేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల ప్రజాదర్బార్ మార్చ్5:కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించిన సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి స్వగృహంలో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యునిగా తెలంగాణ రాష్టం నుంచి ఎంపిక అయిన సంగతి విదితమే. వేద మంత్రాలతో ఆశీర్వదించి అమ్మవారి ఫోటోను అందచేసినా వారిలో దేవాలయ ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ ,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్, భూపాలపల్లి ఎమ్మెల్యే, గండ్ర సత్యనారాయణ రావులు ఉన్నారు.

# ఐనవోలు మల్లన్న ను దర్శించుకున్న హన్మకొండ జిల్లా కలెక్టర్

ఐనవోలు ప్రజాదర్బార్ మార్చి5:ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామినీ హనుమకొండ జిల్లా లికలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ గురువారం దోషించుకున్నారు. ఐనవోలు దేవాలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కి దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ ఐనవోలు మధుకర్ శర్మ వేదపండితులు గట్టు పురుషోత్తం శర్మ విక్రాంత్ వినాయక్ జోషి లు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ స్వామి వారికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. పూజా అంతరం దేవాలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో పంచాయతీల పేరుతో వసుళ్ల దందా?

## - పంచాయతీల పేరుతో ముఠాగా ఏర్పడి లక్షల దందా?- మధ్యవర్తులమంటూ ముసుగులో ముఠా వ్యవహారాలు?- "మా మాటే చట్టం"అంటూ ప్రజల్ని బెదిరిస్తున్నారెవరు?





ముత్తారం,మార్చి05(ప్రజాదర్బార్): ముత్తారం మండల కేంద్రంలో కొంతకాలంగా నిశ్శబ్దంగా కొనసాగుతున్న ముఠా రాజకీయాలు ఇప్పుడు బహిరంగ చర్చకు దారి తీసాయి.గ్రామంలో కొంతమంది వ్యక్తులు ఒకటై, రాజకీయాలను అడ్డం పెట్టుకుని తమకంటూ ప్రభావ వలయం ఏర్పరుచుకున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఎవరు అధికారంలో ఉన్నా వారికే దగ్గరమనిపించుకుని,"ప్రభుత్వంలో మా మాటే నడుస్తుంది"అంటూ ప్రజలను నమ్మబలుకుతున్నారట. గ్రామంలో చిన్న చిన్న కుటుంబ లో తగాదాలు మొదలుకుని భూవివాదాలు,ఆస్తి సమస్యలు,స్నేహితుల మధ్య గొడవలు ఏ సమస్య వచ్చినా ముందుగా రంగంలోకి దిగేది ఈ ముఠానేనని స్థానికులు చెబుతున్నారు.మధ్యవర్తులమంటూ ఇరు వర్గాలనూ పిలిపించుకుని, ఒకరికి ఒకలా,మరొకరికి మరొకలా హామీలు ఇస్తూ పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సమస్యను పరిష్కరించాల్సిన చోట,అది మరింత చెలరేగేలా చేసి,ఇరు పక్షాలనుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే ప్రచారం మండల కేంద్రాన్ని కుదిపేస్తోంది."మేము మాట్లాడితే పని అయిపోతుంది.అధికారుల దగ్గర మా పేరుంది"అంటూ ప్రజలను ఒత్తిడికి గురిచేసి డబ్బులు తీసుకుంటున్నారట.ఒక వర్గానికి న్యాయం చేస్తామని చెప్పి డబ్బులు తీసుకుని,అదే సమయంలో మరో వర్గానికీ మద్దతు ఇస్తామని హామీ ఇస్తూ రెండు వైపులా లాభాలు పొందుతున్నారనే ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి.ఈ వ్యవహారాల వల్ల గ్రామంలో విభేదాలు మరింత పెరిగి, కుటుంబాల మధ్య చిచ్చులు రగులుతున్నాయని ఆవేదన వ్యక్తమవుతోంది. ఇంతటితో ఆగకుండా,మండల కేంద్రంలోని ఓ ప్రభుత్వ అధికారి పేరు చెప్పి లక్షల్లో వసూళ్లు చేసినట్లు కూడా సంచలన ఆరోపణలు వెలువడుతున్నాయి."మా ద్వారా ఫైల్ వేస్తేనే పని పూర్తి అవుతుంది"అంటూ ప్రజలను నమ్మబలుకుతూ భారీ మొత్తాలు తీసుకున్నారనే మాటలు గ్రామంలో చేశారనే ఆరోపణలు నిజమైతే ఇది తీవ్రమైన విషయం అని ప్రజలు అంటున్నారు.ప్రస్తుతం ఈ వ్యవహారం ముత్తారం మండల కేంద్రంలో హాట్ టాపిక్‌గా మారింది.గ్రామస్తుల్లో ఆగ్రహం,ఆందోళన వ్యక్తమవుతోంది.నిజంగా ఎవరు బాధితులయ్యారు?ఎవరెంత వసూలు చేశారు?అధికారుల పేర్లు వినియోగించారా?అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.ఈ సంచలన ఆరోపణలపై పూర్తి వివరాలు,పక్కా ఆధారాలతో సహా మరికొన్ని రోజుల్లో ప్రజల ముందుకు వస్తాయని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.నిజానిజాలు వెలుగులోకి తీసుకువచ్చి,తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులు స్పందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నా రు. గ్రామంలో శాంతి,సామరస్యాలను దెబ్బతీసే ముఠా రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రస్తుతం ముత్తారం మండల కేంద్రం అంతా ఈ వ్యవహారంపైనే చర్చ సాగుతోంది.

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన నాలుగో వార్డు ఇంచార్జ్

ప్రజాదర్బార్/ తిరుమలగిరి మార్చి 5 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగవ వార్డులోని అంగన్వాడి కేంద్రాన్ని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముద్రబోయిన పూలమ్మ ఉప్పలయ్య సందర్శించారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో గడిపి కాంగ్రెస్ ప్రభుత్వానికి పిల్లల పట్ల చదువుల పట్ల చిత్తశుద్ధి ఉందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అంగన్వాడీలపై మరియు మహిళల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, పిల్లలకు పోషక ఆహారం అందిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు సహకారంతో నూతన భవనాన్ని నిర్మించటానికి సహకారం కోరుతానని అన్నారు. అనంతరం పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసి,అంగన్వాడి సెంటర్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తనవంతుగా రెండు ఫ్యాన్లు అందజేస్తానని తాను ఎన్నికల క్షేత్రంలో ఓడిన ప్రజాక్షేత్రంలో సేవలు చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ నిర్వాహకురాలు గిలకత్తుల కవిత, ఆయా రాములమ్మ, కాంగ్రెస్ పార్టీ వార్డు నాయకురాలు ఎనగందుల శోభ, ముద్దల యాదగిరి, సంపంగి సారయ్య తదితరులు పాల్గొన్నారు.







# గ్రామాల్లో మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహించాలి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



నిర్మల్,మార్చి 5(ప్రజాదర్బార్, ప్రతినిధి)గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిరోజు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. "ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక" కింద చేపట్టిన 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా గురువారం ఉదయం మామడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో ఆసుపత్రులు, కార్యాలయాలు, వీధులు, అన్ని ప్రాంతాలలో పరిశుభ్రతను కొనసాగించాలని చెప్పారు. పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించాలని వివరించారు. ఆసుపత్రి ప్రాంగణం మొత్తం శుభ్రంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆసుపత్రి ప్రాంగణం పరిశుభ్రంగా ఉంటే, చికిత్సల కొరకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవో సుశీల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవ.....పేద కుటుంబానికి అండ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 05 (ప్రజాదర్బార్) :సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన జేరిపోతుల ఎల్లవ్వ, భర్త రాములు గుండెపోటు గురై ఆస్పత్రి పాలయింది. గుండెపోటు వంటి ఖరీదైన వ్యాధికి చికిత్స అంటే స్తోమత లేక తల్లడిల్లి పోయారు. ప్రైవేట్ వైద్యం చేయించుకోలేక ప్రస్తుతం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కొరకు లక్షల రూపాయల ఖర్చు అవుతుందని డాక్టర్లు తెలిపారు. గుండెపోటు అనేది అకస్మాత్తుగా వచ్చే ప్రాణాంతక పరిస్థితి. ప్రభుత్వం నుంచి లేదా దాతల నుంచి ఆర్థిక సాయం అందితే గాని చికిత్స అందని స్థితిలో ఎల్లవ్వ ప్రాణం కొట్టుమిట్టాడుతోంది. ఎల్లవ్వ దీనావస్థను అదే గ్రామానికి చెందిన కుండే తిరుపతి (బీరన్న), నాయకులు వంగ రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన వంగ రాజేశ్వర్ రెడ్డి వ్యక్తిగతంగా కొంత తక్షణ ఆర్థిక సాయాన్ని అందించడమే కాకుండా, సిద్దిపేట ప్రజల క్షేమం కోరే బాధ్యతాయుత వ్యక్తిగా, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి రూ.3,00,000 ఎల్వోసీ మంజూరు చేయించారు. మూడు లక్షల



ఎల్వోసీ పత్రాన్ని చిన్నకోడూరుకి వెళ్ళి స్వయంగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లవ్వ కుటుంబ సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# కలిసి పని చేసుకుందాం పట్టణాన్ని అభివృద్ధి చేద్దాం



కోదాడ,మార్చి05(ప్రజాదర్బార్):ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను గురువారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్,పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ తిరుపతమ్మ అధ్యక్షతన శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ తిరుపతమ్మ,మున్సిపాలిటీ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు,వైస్ చైర్మన్ మల్లీశ్వరి లు మాట్లాడుతూ అందరం సమన్వయంతో కలిసి పని చేస్తూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రైస్ మిల్లర్స్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్



ములుగు మార్చి 05(ప్రజాదర్బార్):ములుగు జిల్లా కేంద్రంలో తన మిత్రుడు,సహచరుడు కూరెళ్ళ రామాచారి అన్న కూతురు స్వాతి శివ ల వివాహ మహోత్సవ వేడుకల్లో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల సమస్యలు పరిష్కరించాలని వినతి





మునుగోడు మార్చి 5 (ప్రజా దర్బార్) తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగ "చేనేత రంగ సమస్యలపై" శాసనమండలిలో ప్రస్తావించాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన చేనేత సహకార సంఘం, కార్మిక సంఘాల నాయకులు గురువారం సిపిఐ–ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ని హైదరాబాదులో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికండి సత్యం మాట్లాడుతూ చేనేత కార్మికుల అపరిష్కృత సమస్యలను శాసనమండలిలో ప్రస్తావించి చేనేతల సమస్యలకు కృషి చేస్తానని చేనేత కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశం దంపతులకు ఘనంగా సన్మానించిన ముధోల్ గ్రామస్తులు

నిర్మల్ జిల్లా ప్రజా దర్బార్ ఫోటోగ్రాఫర్ మార్చ్ 5 ముధోల్ నియోజకవర్గం సాఫ్ట్వేర్ ఇంజనీర్ శివ దాస్ కొనుగోలు చేసి ఈరోజు వేద పండితులతో యజ్ఞాన్ని నిర్వహించారు యజ్ఞానికి ముధోల్ మండల కేంద్రమైన వాస్తులు బంధువులు స్నేహితులు ఒకటే మనలో ఒకరు హైదరాబాద్ లో ఇంటిని కొనుగోలు చేయడం గర్వకారణంగా భావించారు అలాగే సహా కుటుంబ వారి పరిణయం వారు అందరికీ ఆహ్వానించి తాను జన్మించిన కాకుండా తన ఆలోచనతో హైదరాబాదులో ఇంటిని కొనుగోలు ఆలోచన వచ్చింది నేను నా అన్న వాళ్లకు బంధుత్వ వారి అందరిని ఆహ్వానించి గృహప్రవేశాన్ని బంధువులు జరుపుకోవడం గర్వంగా ఉందని కొనియాడారు మాజీ వార్డ్ మెంబర్ చిన్న గంగాధర్ మేకల సాయి సాయినాథ్ బాబు యాదవ్ మాజీ పోలీస్ ఎంప్లాయ్ లక్ష్మణ్ చైతన్య ఓనర్ గణేష్ సిమెంట్ డీలర్ సాయి తదితరులు పాల్గొన్నారు



# వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ: నెల్లికుదురులో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నెల్లికుదురు(ప్రజాదర్బార్)05మర్చి:రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ అధిష్టానం రాజ్యసభ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నెల్లికుదురు మండల కేంద్రంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. నిరంతరం అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న విధేయుడికి తగిన గుర్తింపు లభించిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్, శ్రీపాల్ రెడ్డి, సర్పంచులు పులి వెంకన్న, ఇట్టే లీలా దేవేందర్ రెడ్డి, మధు, ఉ పసర్పంచ్ సాంబమూర్తి, నాయకులు గోగుల మల్లయ్య, జగన్ బాబు, రత్నపూరం యాకన్న, ఎడ్ల ఆగి రెడ్డి సహా వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి:కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, మార్చి – 5, ప్రజాదర్బార్ ప్రతినిధి : ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సాధ్యమైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నాలుగో వార్డులో ఎలిగేటి రూపిక, కొండబత్తిని పండరి, కొయ్యాడ మానస ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటుండగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు మొదలు పెట్టారో ఆరా తీశారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, త్వరితగతిన ఇళ్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. గృహ ప్రవేశానికి సిద్దం చేయాలని సూచించారు. హౌసింగ్. మున్సిపల్ అధికారులు ఇండ్ల నిర్మాణాల ఫోటోలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమావేశం లో హౌసింగ్ పీడీ సాజిద్, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు పాల్గొన్నారు. పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్ష కేంద్రంలో కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, కనీస వసతుల కల్పనను పరిశీలించి, అధికారులతో మాట్లాడారు. పరిశీలనలో తహసీల్దార్ మహేష్ కుమార్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



అన్నపురెడ్డిపల్లి, మార్చ్05 (ప్రజాదర్బార్)అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని బాలాజీ నగర్ లోని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్స వెంకట్, గృహప్రవేశం అనంతరం ఇందిరమ్మ ఇంటి యజమాని పలగాని రాంబాబు. సుజాత దంపతులు పర్స వెంకట్ కి శాలువాతో సత్కరించి సన్మానించి. తమ సొంత ఇంటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి. మేము జీవితాంతం గుర్తు చేసుకుంటామని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పర్స వెంకట్ మాట్లాడుతూ... ఇల్లు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని విడతల వారీగా ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం లో. మాజీ సర్పంచ్ బోడ పద్మ, శ్రీ భ్రమరాంబ సమేత మల్లి ఖార్జున స్వామి దేవస్థానం వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ,మండల కాంగ్రెస్ నాయకులు ఇనప నూరి జమలయ్య, పోతుగంటి రాంబాబు,మల్లెల కుమారి,మల్లెల స్వామి,సంషీర్ పుల్లూరు సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కూటి కోసం కోటి తిప్పలు మండుటెండలో కూతురు చంకనేత్తుకొని చిరు వ్యాపారం చేస్తూ కాలం గడుపుతున్న ఓ మహిళ-ప్రభుత్వం మారిన మారని సగటు మనిషి జీవితాలు

నిర్మల్ జిల్లా ప్రజా దర్బార్ ఫోటోగ్రాఫర్ మార్చ్ 5 సామాన్య ప్రజల జీవితాలు మార్చడానికి ఎన్నో ప్రభుత్వాలు మారిన సగటు మనిషి జీవితాన్ని మార్చలేని ప్రభుత్వాలు కాగా కట్టుకున్న భర్త పనిచేస్తూ తాను పనిచేయాలని తపనతో ఓ మహిళ తన కూతుర్ని మండుటెండల్లో బుగ్గలు వివిధ సామాన్లు అమ్ముతూ పొట్టకూటి కోసం తన బిడ్డ తన కుటుంబ ఆర్థిక పోషణ కోసం తిరుగుతున్న దృశ్యాన్ని ప్రజా దర్బార్ ఫోటోగ్రాఫర్ తన కెమెరా లో బంధించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోసం చిరు వ్యాపారాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న దళారులు వద్ద కు చేరుతున్నాయి తప్ప వారికి చేరడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు ఇకనైనా ఇలాంటి వ్యక్తులను పట్టించుకోని చిరు వ్యాపారాన్ని ఆర్థిక సాయం అందించాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 5 (ప్రజా దర్బార్) నాగర్ కర్నూల్ మండలంలోఅసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను పూర్తి చేసి, వెంటనే ప్రభుత్వానికి అప్పజెప్పాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల, గన్యాగుల, పెద్ద ముద్దునూరు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను గురువారం జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.( గామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పెండింగ్ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు సంబంధించిన పెయింటింగ్, ఎలక్ట్రికల్, డ్రైనేజీ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులైన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అలాగే పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమ విజయవంతానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి5: అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' పై మండల, జిల్లా స్థాయి అధికారులకు ఆయన ప్రత్యేక అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును మెరుగుపరచడం దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల క్రోడీకరణ, అర్హుల ఎంపికలో పారదర్శకతతో నిర్వహించాల న్నారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించాలనీ, మండల, జిల్లా స్థాయి అధికారులు నిరంతరం సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా




చూడాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి తావులేకుండా పూర్తి పారదర్శకత పాటించాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకుముందు జిల్లాలో జరిగిన అభివృద్ధి పనుల పురోగతిని విభాగాల వారీగా సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీవో స్రవంతి, జెడ్పి సీఈవో రవీందర్, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

## అంగన్వాడి సూపర్వైజర్ మోకాళ్ళ రమణ

కారేపల్లి ప్రజాదర్బార్ మా ర్చ్ 5:గర్భిణీలు స్త్రీలు, బాలింతలు అందరూ ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ మోకాళ్ళ రమణ అన్నారు.సింగరేణి మండలం లోని బోటి తండా, చింతల తండ అంగన్వాడీ కేంద్రం లో సర్పంచ్ బాదావత్ మంగీలాల్, ఉప సర్పంచ్ బానోత్ మంగి ఆధ్వర్యంలో గురువారం (ఏ ఎల్ ఎమ్ ఎస్ సి) మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కేంద్రంలోని ఆరోగ్యలక్ష్మి ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ప్రీస్కూల్ కార్యక్రమాలకు పంపించి అంగన్వాడి సేవలు సద్వినియోగము చేసుకోవాలని తల్లులను కోరారు.తక్కువ బరువు అతి తక్కువ బరువున్న పిల్లలకి ఇచ్చే బాలామృతం బాలామృతం ప్లస్, ఆరవ నెల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలందరికీ బాలమృతం గుడ్లు (టి హెచ్ ఆర్) ఇప్పించటం జరిగినది, అంగన్వాడి బిల్డింగ్ గురించి కూడా



చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారు బాధావత్ మంగీలాల్, ఉప సర్పంచ్ బానోతు మంగి, ఆశా కార్యకర్త బి.విజయలక్ష్మి, వివో సభ్యులు బి విజయ, అంగన్వాడి టీచర్లు జి.మేరీ, అరుణోదయ. బి శారద, గర్భిణీలు, బాలింతలు,తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం



మంగపేట,మార్చి 05 ( ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి టెంపుల్ ఆవరణంలో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) చిత్రపటానికి గురువారం నాడు ఆవు పాలతో అభిషేకం చేశారు. ఈ సందర్భంగా మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ ఎర్రం సురేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మల్లూరు లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క లు మల్లూరు లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన సందర్భంగా 200 ఏళ్ళు ఉపయోగపడే విధంగా ములుగు జిల్లాను ప్రత్యేక టెంపుల్ కారిడార్గా రామప్ప నుంచి భద్రాచలం వరకు ఉ న్నటువంటి లక్నవరం ఐస్లాండ్ బోగత మేడారం మల్లూరు లక్ష్మీ నరసింహస్వామిని కలుపుతూ పుష్కర ఘాట్లు గోదావరి తీరం వెంట ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మంత్రి సీతక్క చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. మాట ఇస్తే మడమ తిప్పని సీతక్క అంటే గుండెల్లో ప్రేమాభిమానంతో మీ ప్రాంత ప్రజలు హర్షాతిరేకలు అభినందనలు తెలుపుతున్నారు. సీతక్కకు ఆ స్వామివారి నుంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆ స్వామిని వేడుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ ఎం డి యాకూబ్ ని కాంగ్రెస్ నాయకులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్, డైరెక్టర్లు కాటబోయిన నరసింహారావు, పాయం అనిత, చందర్లపాటి శ్రీనివాస్, బొడ్డు సుధాకర్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి - ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

– నాచారం, మార్చి 5(ప్రజాదర్బార్) మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ నెహ్రూ నగర్ లోని స్నేహ మహిళా మండలి ఆధ్వర్యంలో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులు గా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేసి మహిళా మానులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. కార్యక్రమం లో వారు మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, స్వయం సాధన ద్వారా మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి. కుటుంబం నుండి దేశ స్థాయి వరకు మహిళల నాయకత్వం అవసరం.ఆత్మవిశ్వాసం, సంకల్పం ఉంటే మహిళలు ఏ లక్ష్యాన్నైనా సాధించగలరు. మహిళల సాధికారతే సమాజ పురోగతికి మూలాధారం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గొర్ల మధన జగన్ , రాములమ్మ




, సంతోష , సుజాత , మల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు హమాలీ శ్రీనివాస్ , దయాకర్ రెడ్డి , స్థానిక నాయకులు నగరం బాబు , శేఖర్ , జగన్ , బ్యాంకు మేనేజర్ , రఘు , నాని , శ్రీనివాస్ , రాంపల్లి మహేందర్ , కుంటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన శివాలయ నిర్మాణానికి భూమి పూజ

మునుగోడు మార్చి 5 (ప్రజా దర్బార్) మునుగోడు మండల కేంద్రంలోని చీకటిమామిడి గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలోని శివాలయ నూతన దేవాలయ నిర్మాణానికి గురువారం ఆలయ అర్చకులు మాడా వెంకటరమణ శర్మ, సంతోష్ శర్మ, శ్రీనివాస చారి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడిమడ్ల సైదులు, ఉపసర్పంచ్ పొలగొని అంజయ్య, మాజీ సర్పంచులు తాటికొండ సైదులు, పాలకూరి యాదయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ గండు లక్ష్మయ్య, వార్డు మెంబర్లు జీడిమెట్ల జయసుధ దేవరాజు, బోయపల్లి కృష్ణయ్య, పాంపాటి విజయకుమార్, ఎంపల్ల సైదులు, గ్రామ పెద్దలు సిలువేరు సత్తయ్య,మేకల మల్లయ్య, మాదగోని రాములు, బోయపల్లి రాములు, అనంత అంజయ్య, అనంత వెంకటయ్య, ఏరుకొండ శ్రీరాములు, అనంత శ్రీను, కొండూరు రవికుమార్,ఎరుకొండ మల్లయ్య, మద్ది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మోమిన్‌పేట నూతన ఎంఈఓను సన్మానించిన సిబ్బంది




మోమిన్ పేట మార్చి 6 ప్రజా దర్బార్ నూతనంగా నియమితులైన మండల విద్యాశాఖ అధికారి నర్సింలు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో సిబ్బంది పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ మాట్లాడుతూ, మండలంలోని విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని చెప్పారు. ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులకు మెరుగైన విద్య అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోమిన్‌పేట నూతన ఎంఈఓను సన్మానించిన సిబ్బంది

మోమిన్ పేట మార్చి 6 ప్రజా దర్బార్ నూతనంగా నియమితులైన మండల విద్యాశాఖ అధికారి నర్సింలు కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. గురువారం మండల విద్యాశాఖ కార్యాలయంలో సిబ్బంది పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి తమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎంఈఓ మాట్లాడుతూ, మండలంలోని విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడానికి కృషి చేస్తానని చెప్పారు. ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులకు మెరుగైన విద్య అందించగలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. ఎంఈఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పదవ తరగతి ఎంతో కీలకం

### -విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పదోతరగతి ఎంతో కీలకంగా నిలుస్తుందని... జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.


జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 5 (ప్రజా దర్బార్ ):జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని అన్ని విద్యాసంస్థల 10వ తరగతి విద్యార్థులకు వివిధ సబ్జెక్టుల నిపుణులతో జూమ్ మీటింగ్ ద్వారా ఆయా సబ్జెక్టుల్లోని ముఖ్యాంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యా ర్థులకు ప్రీ ఫైనల్ పరీక్షల్లో వచ్చిన మార్కులను పరిశీలిం చగా ఎక్కువగా గణితం, హిందీ, తెలుగు సబ్జెక్టుల్లో తక్కువ మార్కులు వచ్చాయన్నారు. అలాగే ఆయా సబ్జెక్టుల్లో విద్యార్థులకు వచ్చిన మార్కులను ఆధారంగా చేసుకుని విద్యార్థులను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించడం జరిగిందన్నారు. ఈనెల 14 నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహిస్తుండ డంతో ప్రధానం గా సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులకు ఆయా సబ్జె క్టుల నుంచి అడిగే ముఖ్యమైన అంశాలను తెలియ జేసేందుకు నిపుణులచే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు చాలా తక్కువ సమయం ఉండ డంతో విద్యార్థులు గత ఐదు సంవత్సరాలుగా ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల్లో అడిగిన ప్రశ్న పత్రాలను పరిశీలించి వాటి లో నుంచి ఎక్కువసార్లు అడిగిన ప్రశ్నలను సాధన చేస్తే సి, డి కేటగిరీలలో ఉన్న విద్యార్థులు కూడా మంచి మా ర్కులతో పాస్ అవుతారన్నారు.జోగులాంబ గద్వాల జిల్లా టాప్ 15 లో ఉండాలిజోగులాంబ గద్వాల జిల్లా పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 2024 – 2025 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలో 26వ స్థానంలో, 2023–2024 విద్యా సంవత్సరంలో 31 వ స్థానంలో ఉందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మన జిల్లా కనీసం టాప్ – 15 లో ఉండేలా ఫలితాలు రావా లంటే ఆయా విద్యాసంస్థల ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్షకు నాలుగైదు రోజులు ఖాళీ ఉండటంతో ఆ సమయంలోను వివిధ సబ్జెక్టుల్లోని ముఖ్యమైన ప్రశ్నలను గురించి పదవ తరగతి విద్యార్థు లకు ప్రత్యేకంగా అవగాహన కల్పిం చాలన్నారు. విద్యా ర్థులు కూడా తప్పనిసరిగా పరీక్షల మధ్యన వచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకునేందుకు తమ విద్యాసంస్థల్లో ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు తెలి యజేసే ముఖ్యమైన అంశాలను శ్రద్ధగా సాధన చేసి మంచి మార్కులు పొందాలని ఆకాంక్షించారు.ఒత్తిడి, భయాన్ని వీడేందుకు ధ్యానం సాధన చేయాలి పరీక్ష లనగానే కొంతమంది విద్యార్థులు ఒత్తిడికిలోనై ఇబ్బంది పడుతున్నారని, భయాన్ని వీడేందుకు కొంత సమ యా న్ని ప్రశాంతంగా ధ్యానం చేసేందుకు కేటాయించాల న్నారు. ఫలితంగా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరిగి తాము చదివిన పాఠ్యాంశాలు బాగా గుర్తు ఉంటాయన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో గత విద్యా సంవత్సరంలో రెండు శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేద న్నారు. విద్యార్థులు పరీక్షలకు చిన్న చిన్న కారణాలతో గైర్హాజరు కావడం వలన ఆ ప్రభావం




సంబంధిత విద్యా సంస్థల పాస్ శాతంపై పడుతుందన్నారు. ప్రతి విద్యా సంస్థలో వంద శాతం ఫలితాలు రావాలంటే ప్రతి విద్యా ర్థి అన్ని పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులను సంబంధిత పాఠశాలలో ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా కలిసి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు తగిన జాగ్రత్తలు పాటిస్తే మంచి మార్కులు.విద్యార్థులు పరీక్షలు ముగిసే వరకు సెల్ ఫోన్స్ కు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకుంటూ, వేసవిని దృష్టిలో ఉంచుకొని తగినంత నీళ్లు తాగాలన్నారు. కనీసం 6 నుంచి 8 గంటల పాటు నిద్ర పోవాలని, రాత్రివేళ నిద్రపోకుండా మేలుకొంటే పరీక్ష రాసే సమయంలో ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థులకు అనుకోకుండా ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా అవసరమైనవైద్యసహాయంఅందించబడుతుందన్నారు. విద్యార్థులు హాల్ టికెట్స్ తో పాటు మంచి పెన్నులు, ఇతర అవసరమైన విద్యాసామాగ్రిని సిద్ధంగా ఉంచుకొని పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్దేశిత సమయం కంటే ముందుగానే చేరుకొని పరీక్ష సమయం ముగిసేం తవరకు అన్ని ప్రశ్నలకు జవాబులు రాయాలని సూచించారు. సమయం మిగిలితే రాసిన జవాబు లన్నింటిని సరిచూసుకోవాలని, ఆయా సమాధానాలకు అవసరమైన శీర్షికలు, ఉపశీర్షికలు పెట్టడం వలన మంచి మార్కులు సాధించవచ్చన్నారు. మంచి చేతి వ్రాత కూడా ఎక్కువ మార్కులు సాధించేందుకు ఉపకరిస్తుందన్నారు. కేటగిరివారీగా టాపర్లకు సైకిళ్ల బహుమతిజిల్లాలోని మండలాల వారీగా, కేజీబీవీలు, గురుకులాలు, జడ్పిహెచ్ఎస్, తదితర కేటగిరీల వారీగా పదవ తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థు లకు సైకిళ్లను బహుమతిగా ఇవ్వనున్నట్లు ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రకటించారు. తాను ఇదివరకు పనిచేసిన జనగామ జిల్లాలో గతేడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆయా కేటగిరీలలో టాపర్లుగా నిలిచిన సుమారు 300 మంది విద్యార్థులకు సైకిళ్లను బహుమతిగా ఇచ్చినట్లు పేర్కొన్నారు.విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకే కలెక్టర్ లేఖల అందజేత జిల్లా విద్యాశాఖ సౌజన్యంతో జిల్లాలోని అన్ని విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేందుకు తాను స్వయంగా రాసిన కలెక్టర్ సర్ లేఖను అందించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఈ లేఖలోని ఏడు ముఖ్యాంశాలను చదివి ప్రేరణ పొందాలని ఆకాంక్షించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయవంతంగా రాయాలని ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.500కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలి. జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు ఎక్కువ శాతం 500 కు పైగా మార్కులు సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు విద్యాసంస్థల విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వారి మార్కుల లక్ష్యాన్ని సబ్జెక్టుల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, రచయిత అనిమోని మహేందర్ రాసిన అమర శ్రీ వ్యాకరణం పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, డిపిఓ శ్రీకాంత్, సెక్టోరియల్ అధికారి మైఖేల్, ఆయా సబ్జెక్టుల నిపుణు లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 5 (ప్రజాదర్బార్)నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జిల్లా పరిషత్ సీఈవో, ఇన్‌చార్జ్ అదనపు కలెక్టర్ దేవ సహాయం నుంచి బాధ్యతలను స్వీకరించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లాలో గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో స్థానిక సంస్థలు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నాయకత్వంలో



జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతంగా కొనసాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని అదనపు కలెక్టర్ శ్యాం తెలిపారు. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ కు చెందిన శ్యాం ప్రసాద్ లాల్ మహాత్మా జ్యోతిబా పూలే విద్యా సంస్థల జాయింట్ సెక్రెటరీ గా పనిచేశారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీల చలో ఢిల్లీ

మునుగోడు మార్చి 5 (ప్రజా దర్బార్ ) బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని ప్రధాన డిమాండ్ తో ఈనెల మార్చ్ 23న వేలాది మందితో బీసీల చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలు సుదీర్ఘకాలంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని పోరాటం చేస్తున్నారని, బీసీల పోరాటానికి స్పందించిన ప్రభుత్వం 42% రిజర్వేషన్ పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఢిల్లీకి పంపించి సంవత్సరన్నర కాలం అయినప్పటికీ నేటి వరకు బీసీ రిజర్వేషన్ల బిల్లు చట్ట రూపంలో రాకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి కాంగ్రెస్ పార్టీ తరపున పార్లమెంట్ సమావేశాలలో ప్రైవేటు బిల్లును ప్రవేశపెట్టాలని రాము డిమాండ్ చేస్తే, రెండు రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రాహుల్ గాంధీ ఈ పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేట్ బిల్లు పెడతామని హామీ ఆమె ఇవ్వడానికి స్వాగతిస్తున్నామని ఆయన తెలిపారు. బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటాన్ని ఆపేది లేదని ఢిల్లీ



పాలకులపై ఒత్తిడి పెంచడానికి ఈనెల 23న ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద బీసీల మహాధర్నాను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాకు దేశంలోని 29 రాష్ట్రాల నుండి రాజకీయ పార్టీల కచ్చితంగా బీసీలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బూడిద లింగయ్య యాదవ్, నాయకులు ఆనగంటి కృష్ణ, బూడిద మల్లికార్జున్, ఈదులకంటి కైలాస్ వీరమల్ల కార్తీక్, గురుజా నరసింహా గౌడ్, కర్నాటి వెంకటేష్, సత్యం, అశోక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



-కూలీలకు 800 రూపాయలు రోజువారి కూలి ఇవ్వాలి.- 200 రోజులు ఉపాధి హామీ పని దినాలు కల్పించాలి–సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్. ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 05: రాయపోల్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పనిచేస్తున్న పని ప్రదేశాన్ని సందర్శించి, ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాన్ని పరిశీలించి కూలీలను సమస్యలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ గతంలో యూపీఏ ప్రభుత్వం ఉన్న సమయంలో వామపక్ష పార్టీ ఎంపీలు కేంద్రంలో కొట్లాడి ఉపాధి హామీ పథకాన్ని సాధించడం జరిగింది. కానీ నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసివేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఉపాధి హామీ కూలీలకు కనీస సదుపాయాలు కరువయ్యాయన్ని పెండింగ్ బిల్లులు ఆరువారాలు నుండి రావడంలేదని ఇలాంటి సమయంలో కూలీలు బ్రతకడం కష్టమవుతుందని జాన్ వెస్లీ అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఇచ్చే 90 శాతం రూపాయలను గతంలో ఇస్తే ఇప్పుడు 60 శాతం రూపాయలు ఇస్తానంటూ చెప్పడం పేదలకు ఉపాధి పథకాన్ని దూరం చేయడమే అని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలను కల్పించి రోజువారీ కూలీ 800/- రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపైన ఈనెల 20న మండల కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలలు చేపట్టి మార్చి చివరలో చలో కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహిస్తామని అందుకు కూలీలు సమయత్వం కావాలని పిలుపునిచ్చారు.

## బి ఎస్ పి వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షిరాం జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి -

నాచారం, మార్చి 5(ప్రజాదర్బార్ ) బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మహనీయుడు కాన్షిరాం 92వ జయంతి ఉత్సవాలు హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్ పిలుపునిచ్చారు. గురువారం మేడ్చల్ జిల్లా నాయకులతో ఇబ్రహీం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ది ఎస్ 4 బామ్ సేఫ్ మరియు బహుజన్ సమాజ్ పార్టీ(దీశ్రా) వ్యవస్థాపకులు మాన్యవార్ కాన్షిరాం 92వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్రంలో ఒక పెద్ద ఎత్తున పండగ వాతావరణం మాదిరిగా ఆ మహనీయుని జయంతి ఉత్సవాలు జరపాలని, దానికోసం బడంగ్పేట్ లో భారీ బహిరంగ సభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిద్దామని దానికి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని జిల్లాలోని నాయకులందరికీ కొన్ని బాధ్యతలను అప్పగించారు. జిల్లాలోని నాయకులందరూ జిల్లా సభ్యులు అసెంబ్లీ కమిటీ సభ్యులు, మండల కమిటీ, సెక్టార్ మరియు బూత్ కమిటీల సభ్యులు, అందరూ



కలిసి పెద్ద ఎత్తున ఆ మహనీయుని జయంతి ఉత్సవానికి జనాలను తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బి ఎస్ పి ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు మింద్రాల నర్సింగ్ రావు తో పాటు మేడ్చల్ జిల్లా ప్రతినిధిలు పాల్గొన్నారు.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేయాలి :మండల స్పెషల్ ఆఫీసర్

అలంపూర్ నియోజకవర్గం మార్చి 5, ప్రజా దర్బార్: జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశాల మేరకు ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక "కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో..99 రోజుల ప్రణాళికను గూర్చి మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో కలిసి, గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారీ మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతూ.. దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల నివేదికను సమగ్రంగా రూపొందించి, సమర్పించాలన్నారు. ప్రతి గురువారం మండల స్థాయిలో ఇందిరమ్మ ఇళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, 100% లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ




సమావేశంలో ఎంపీడీవో అబ్దుల్ సయ్యద్ ఖాన్, తహసిల్దార్ రామ్మోహన్ , ఎస్ ఐ గోకారి, ఎం పి ఓ మండల వైద్యాధికారి మధుబాబు, ఐసీడీసీ సూపర్వైజర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

జిన్నారం, మార్చి 5 (ప్రజాదర్బార్): పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయడమే ప్రభుత్వ లక్ష్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో న్యూల్యాండ్ పరిశ్రమ సౌజన్యంతో రూ.57 లక్షల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన నాలుగు డిజిటల్ అదనపు తరగతి గదులను గురువారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సదుపాయాలు కల్పించడం ద్వారా పేద విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే 12 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమ) వ్యాక్సిన్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రాంత అభివృద్ధికి సహకరిస్తూ విద్యా రంగానికి తోడ్పాటు అందించిన న్యూల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్ధన్, వైస్ చైర్మన్ వంగేటి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్లు, న్యూల్యాండ్ పరిశ్రమ ప్రతినిధులు డి.వి. రెడ్డి, హెచ్ఆర్ జనరల్ మేనేజర్ సూర్యభగవాన్, ఢిల్లీ ప్రసాద్, సీఎస్ఆర్ యాక్టివిటీస్ అసిస్టెంట్ మేనేజర్ యాదగిరి, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Friday, March,6, 2026

# పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 5( ప్రజా దర్బార్):గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నందు గద్వాల నియోజకవర్గం గట్టు మండ లం పరిధిలోని వివిధ గ్రామానికి ఆడపడుచులకు కళ్యాణి లక్ష్మిషాదీమూరక్ చెక్కులనుఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ గారి చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కు లను అందజేయడం జరిగినది.7 మంది ఆడపడుచులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారి చేతుల కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు 1లక్ష 116 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది .ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు కళ్యాణ లక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా లక్ష 116 రూ పాయలను అందించడం జరుగుతుంది. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతులకు రైతుబంధు రైతు బీమా, రైతు రుణమాఫీ, సన్న బియ్యము, మహిళలకు ఉచిత ప్రయాణం 500 గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల చెప్పిన ప్రకారం ఒక దానికో తర్వాత ఒకటి నెరవేరుతుందని తెలిపారు. భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చూ స్తానని అన్నారు.మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బుల ను వృధా చేయకుండా అవసరానికి వినియెాగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కె ట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, పటేల్ ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, యువ నాయకులు మధుసూదన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రా మెటీరియల్ కొనుగోలుకు షీల్డ్ కొటేషన్ ల ఆహ్వానం.

## జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో.



మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 5 (ప్రజాదర్బార్): మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఐ.టి.ఐ. మహబూబాబాద్ నందు ఉన్న వివిధ కోర్సులకు గాను అవసమైన రా మెటీరియల్ కొనుగోలుకు సంబంధించి సీల్డ్ కొటేషన్ లను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అర్హులైన ఆసక్తి గల ఏజెన్సీ మరియు కంపెనీ వారు తేదీ 06.03.2026 నుండి తేదీ 12.03.2026 వరకు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయము, మహబూబాబాద్ నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్స్ నందు సీల్డ్ కొటేషన్ లను సమర్పించ గలరని సూచించారు. తేది 13.03.2026 న ఉదయం 12.00 గం.లకు జిల్లా కొనుగోలు కమిటీ సభ్యుల సమక్షంలో సీల్డ్ కొటేషన్ లను తెరువనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఐ.టి.ఐ. మహబూబాబాద్ కు రూ.6,52,800/- బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరములకు ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఐ.టి.ఐ. మహబూబాబాద్ (సెల్ నెం .9441454947) కు సంప్రదించ గలరని అన్నారు. జి.ఎస్.టి. నమోదు కలిగిన సంస్థలు మాత్రమే సీల్డ్ కొటేషన్ లు సమర్పించ వలసినదిగా కోరారు. ట్రేడ్ కోర్సుల వారీగా రామెటీరియల్ జాబితాను ఐ.టి.ఐ. నుండి పొందగలరని వివరించారు. నిబంధనల ప్రకారం తక్కువ ధరకు పేర్కొన్న సంస్థను సరఫరా ఆర్డర్ కొరకు పరిగణిస్తారని స్పష్టం చేశారు. దీనికి సంబందించిన న్యాయ లావాదేవీలను మహబూబాబాద్ జిల్లా పరిధిలోకి మాత్రమే వస్తాయని అన్నారు. జీఎస్టీ ఎఫ్ ఐ ఆర్ ఎం రిజిస్ట్రేషన్ పాన్ కార్డు మరియు సంబంధిత సంస్థ ధ్రువ పత్రా ల కాపీలను టెండర్ తో జతపరచాలని ఏ కొటేషన్ అయినా అనుమతించాలా లేదా తిరస్కరించాలా అనునది మహబూబాబాద్ జిల్లా కొనుగోలు కమిటీ చైర్మన్ అదనపు కలెక్టర్ అధీనంలో ఉ ంటుందని... కావున పైన తెలిపిన తేదీలలో మాత్రమే కొటేషన్ లను సమర్పించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవం



నిజామాబాద్ మార్చ్ 05: ప్రజాదర్బార్ ప్రతినిధి: తప్పని పరిస్థితుల్లో ఎంచుకున్న ఈ సెక్స్ వృత్తిని ఈ తరంతో వదిలి భవిష్యత్ తరాలకు పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నిజామాబాద్ జిల్లా కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. సాయి చైతన్య మరియు జిల్లా సంక్షేమ అధికారిని డి.పద్మ అనిల్ తెలిపారు . ఈ కార్యక్రమాన్ని సిపి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ శాఖ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల కోసం వారి జాగ్రత్త కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని వారు చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖలీల్ వాడి లో గల స్నేహ సొసైటీ పర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ వారి టార్గెట్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ సెక్స్ వర్కర్ల హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య జిల్లా సంక్షేమ అధికారి డి పద్మ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తప్పని పరిస్థితుల్లో ఈ వృత్తిని ఎంచుకోనీ తమ కుటుంబాన్ని పోషించుకోవడం జరుగుతుందని తెలిపారు.. కానీ ఇదే వృత్తిపై ఆధారపడి జీవనం పూర్తిగా కొనసాగించరాదని సూచించారు. ఈ వృత్తి మీ తరం వరకే ఆగిపోవాలని తెలిపారు. తమ పిల్లలు కూడా ఈ వృత్తిని ఎంచుకొని వారి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోకుండా చూసే బాధ్యత తల్లిదండ్రులుగా మీపై ఎక్కువగా ఉంటుందని తెలిపారు. అలాగే సెక్స్ వర్కర్లకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయన్నారు. మీ హక్కుల కోసం పోలీస్ శాఖ , షీ టీమ్ , భరోసా సెంటర్ అందుబాటులో ఉందని తెలిపారు.. తమ వద్దకు వచ్చే వారు డ్రగ్స్ గంజాయి ఇతరత్రా మత్తు పదార్థాలు వాడి రావడం జరుగుతుందని అటువంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే కొంతమంది తమ వద్దకు వచ్చే వారి పట్ల దౌర్జన్యాలకి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పాల్పడుతూ ఉండడం జరుగుతుందని అలాంటి దాడులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్నేహ టీ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ సిద్దయ్య , జిల్లా వయోజన విద్య సహాయ సంచాలకులు ఏ పురుషోత్తం మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఏ. వికాస్, డిపిఎం సుధాకర్, సిపిఓ మొయిజ్ అహ్మద్ ,సఖి సెంటర్ అడ్మినిస్ట్రేషన్ భానుప్రియ, స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ సభ్యులు,తాటి వీరేశం గుప్తా, ప్రాజెక్ట్ ఆఫీసర్ వయోజన విద్య వెంకటేశ్వరరావు తదితరులు స్నేహ టి ఐ ప్రాజెక్ట్ మేనేజర్ శివ మరియు ఎస్ ఎస్ కె మేనేజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాప్రా ప్రెస్ క్లబ్ ప్రమాణస్వీకారం



నాచారం, మార్చి 5(ప్రజాదర్బార్) నూతనంగా ఏర్పాటు అయిన కాప్రా ప్రెస్ క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు హాజరై ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించి వారి చేత ప్రమాస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాజానికి నిజమైన సమాచారం అందిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్న పాత్రికేయ మిత్రుల సేవలను అభినందిస్తూ వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి రామచంద్రమూర్తి , ముఖ్య సంహాదారులు ఎంపల్లి పద్మారెడ్డి , బెలిదే అశోక్ గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రక్కన వెట్ బ్రిడ్జి ముందు దుమ్ము ధూళితో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు - పట్టించుకోని అధికారులు





మోమిన్ పేట మార్చి 6 ప్రజా దర్బార్. మోమిన్ పేట సమీపంలో రోడ్డు ప్రక్కన ఉన్న వెట్ బ్రిడ్జి ముందు దుమ్ము ధూళి సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. భారీ వాహనాలు నిరంతరం రాకపోకలు సాగించడంతో రహదారి మొత్తం దుమ్ముతో కప్పుకుపోతోంది. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వెట్ బ్రిడ్జి వద్ద ట్రక్కులు బరువు కొలవడానికి నిలిపివేయడం వల్ల రోడ్డుపై మట్టి ఎండిపోయి దుమ్ముగా మారుతోంది. గాలి వేగంగా వీచినప్పుడు దుమ్ము మబ్బుల్లా ఎగసిపడుతూ ప్రయాణికులకు కనీసం ముందున్న వాహనం కూడా కనిపించని పరిస్థితి నెలకొంటోంది. ద్విచక్రవాహనదారులు, పాదచారులు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు.రోజూ ఇదే పరిస్థితి. దుమ్ముతో కళ్లకు కనిపించడం లేదు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు అని ఓ వాహనదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రోడ్డుపై నీరు చల్లడం, రోడ్డు ప్రక్కన వెట్ బ్రిడ్జి ముందు దుమ్ము ధూళితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెయిట్ బ్రిడ్జికి పేరు బోర్డు లేకపోవడం వలన కూడా పలువురు విస్మయం చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మహర్ కుల ధ్రువీకరణ పత్రం తాసిల్దార్ కార్యాలయం నుంచే అందించాలి..

## భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్



బోథ్ ప్రజాదర్బార్ మార్చ్ 05:సోనాల మండల కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో భీమ్ ఆర్మీ అసెంబ్లీ ప్రెసిడెంట్ భగత్ ప్రవీణ్ మాట్లాడుతూ, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎస్సీ ఉపకులమైన మహర్ కుల ధ్రువీకరణ పత్రం పొందేందుకు ఆర్డీవో కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని తెలిపారు.విద్యార్థులు సమయం, డబ్బు రెండింటిలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఈ సమస్యను జిల్లా పాలనాధికారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, స్థానిక ఎమ్మార్వో (తాసిల్దార్) కార్యాలయంలోనే మహర్ కుల ధ్రువీకరణ పత్రం జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మహర్ కులస్థులకు కాస్ట్ సర్టిఫికేట్ జారీకి ఎక్కువ సమయం పడుతోందని, ఓటీఆర్‌కు ఈ నెల 25వ తేదీని చివరి తేదీగా నిర్ణయించిన నేపథ్యంలో గడువు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల సతీష్ కుమార్, ఎరేకర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో 90 రోజుల కార్యాచరణ ప్రణాళికకు శ్రీకారం

## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టితో వార్డుల వారీగా కార్యక్రమాలు... కమిషనర్ నాగరాజు

## కమిషనర్ కంప్యూటర్ స్క్రీన్ పై డాక్టర్ అంబేద్కర్ వాల్ పేపర్ పై ప్రశంసలు



అశ్వారావుపేట, మార్చి 5 ప్రజాదర్బార్ పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా మార్చేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పురపాలక సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పురపాలక కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లతో తొలి సమావేశాన్ని నిర్వహించిన ఆయన 90 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని నిర్ణయించారు. ఈ ప్రణాళికలో భాగంగా ఈనెల 6వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పురపాలక పరిధిలోని 22 వార్డుల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.పట్టణంలో శుభ్రత, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో డ్రైనేజీల శుభ్రపరచడం, చెత్త సేకరణ, చెత్త కుప్పల తొలగింపు, దోమల నివారణ చర్యలు, పబ్లిక్ ప్రదేశాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణకు పారిశుద్ధ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు.ప్రతి వార్డులో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులను వేగవంతం చేయనున్నట్లు తెలిపారు.ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాలని కోరారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన ప్రతిరోజు వచ్చే తమ వాహనాలలో చెత్తను వేయాలని సూచించారు. అదే విధంగా 90 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు కార్యక్రమాలను కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పురపాలక సిబ్బంది, శానిటేషన్ కార్మికులు సమన్వయంతో పనిచేసి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా ప్రజల సహకారం ఎంతో అవసరమని కౌన్సిలర్లు ఆ విధంగా కృషి చేయాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, కౌన్సిలర్లు ఎండి రెహనా, అట్టం రమ్య, కట్టా సింధుజ, భుక్యా ఉదయ జ్యోతి, పమిడి గీతశ్రీ, దేరంగుల ప్రసాద్, కొల్లి రవి కిరణ్ , జినుగు రవీంద్ర, నార్లపాటి మహేష్, మిండ హరిబాబు తదితరులు పాల్గొన్నారు. కమిషనర్ నాగరాజు తన కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కార్యాచరణ ప్రణాళికపై కౌన్సిలర్లకు దిశానిర్దేశం చేస్తున్న సందర్భంగా ఆయన టేబుల్‌పై ఉన్న కంప్యూటర్ సిస్టమ్ స్క్రీన్‌పై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వాల్‌పేపర్ ప్రత్యేకంగా కనిపించడం అక్కడ ఉన్నవారి దృష్టిని ఆకర్షించింది. సమాజ సమానత్వం, ప్రజా సేవలకు ప్రతీకగా నిలిచిన అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పాన్ని ఇది ప్రతిబింబిస్తుందని ఆ విధంగా ఆయన ముందుకు సాగుతున్నాడు అని పలువురు అభిప్రాయపడ్డారు.

# ముగ్దుంపురం చెన్నారావుపేటలోనే ఉండాలి: ఎమ్మెల్యేకు వినతి



చెన్నారావుపేట(ప్రజాదర్బార్)05మార్చి: మండలంలోని పాత ముగ్దుంపురం గ్రామ పంచాయతీని నిబంధనలకు విరుద్ధంగా నర్సంపేట మండలంలో విలీనం చేయడంపై గ్రామస్థులు పదేళ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా జరిగిన ఈ నిర్ణయాన్ని మార్చి తిరిగి చెన్నారావుపేటలోనే కొనసాగించాలని కోరుతూ సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉప సర్పంచ్ అల్వాల శ్రీనివాస్ నేతృత్వంలో బృందం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి విన్నవించింది. ఎలాంటి అధికారిక తీర్మానాలు లేకుండా జరిగిన ఈ విలీనం వల్ల పరిపాలన పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కస్తూరి లక్ష్మణచారి, జన్ను రమేష్, మాదాసి అనిత రమేష్, పటాన్ హసీనా బొత్తా, ననుమాస రాములు, నాగపురి రాజు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నపిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్.-గిరిజన ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ.





మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (బయ్యారం) మార్చి 05 (ప్రజాదర్బార్): విద్యాలయాలద్వారా ఆరోగ్యం, ఉత్తమ విద్య బోధనలు పిల్లలకు అందించాలిని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్ అన్నారు. గురువారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఇస్లాపురం గిరిజన ఆశ్రమ పాఠశాల, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల,అంగన్వాడి కేంద్రంలలో స్టాక్, రిజిస్టర్, పిల్లలు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ గది, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టడీ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లాలోని (19) గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు ఆరు (6), పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ (9), గిరిజన ప్రైమరీ స్కూల్స్ జిపిఎస్, (104), లలో (881) పదవ తరగతి విద్యార్థులు, మొత్తం (7044), విద్యార్థినీ, విద్యార్థులు ఉండగా ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా, మానసికంగా దృఢంగా ఉండే విధంగా తరగతులు నిర్వహిస్తూ నిత్యం గమనించడం జరుగుతుందని, షెడ్యూలు ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉపాధ్యాయుల ద్వారా అత్యుత్తమ విద్య బోధనలు అందించడం జరుగుతుందని, (ప్రతి నాలుగు) హాస్టళ్లకు కలిపి ఒక ప్రత్యేక అధికారి అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు, పిఎమ్ఆర్సిలు, ఏసీఎంఓలు, జిసిడిఓ, స్పోర్ట్స్ అధికారి ఎస్సీఆర్పిలను నియమించి 100 శాతం ఫలితాలు వచ్చే విధంగా ప్రత్యేక తరగతులు, ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేస్తూ పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లు లేకుండా హ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించడం జరుగుతుందని,

ప్రతి రోజు అదనపు కలెక్టర్లు,జిల్లా స్థాయి ప్రత్యేక అధికారులు, స్థానిక సంబంధిత మండల స్థాయి అధికారులు అందరూ పరిశీలన, తనిఖీల ద్వారా అత్యుత్తమ ఫలితాలను సాధించడం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. రానున్న పరీక్షల నేపథ్యంలో షెడ్యూలు ప్రకారం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఏలాంటి మానసిక ఒత్తిడి లేకుండా వారికి అర్థమయ్యే విధంగా నూతన డిజిటల్ తరగతులు ప్రాక్టికల్స్ ద్వారా విద్యను అందించాలని, పక్కాగా డైట్ మెనూ ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం స్నాక్స్ అందించాలని, తద్వారా పిల్లలు మంచి వాతావరణంలో విద్యను కొనసాగించి ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఉపయోగ పడతాయన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కచ్చితంగా సమయపాలన పాటించి సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రతి విద్యార్థిని, గమనిస్తూ ఉండాలని, విద్యలో వెనుకబడిన పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రోత్సహించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తూ వారికి అర్థమయ్యే రీతిలో పాఠాలను బోధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశీరాం నాయక్, స్థానిక తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి,

ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, మార్చి, 5, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి , జయబెరీ కాలనీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ గణపతి కాశి విశ్వనాథ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం హన్మంతన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో,కొంపల్లి మహిళ అధ్యక్షురాలు చల్ల మాధవి ఉ గోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, సంతోష్, కొలన్ జీవన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఆలయ



కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోసాలకు పాల్పడుతున్న ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ అరెస్ట్

మిర్యాలగూడ మార్చి 5 (ప్రజా దర్బార్):-మిర్యాలగూడలో మోసాలకు పాల్పడుతున్న ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ ని మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేశారు. గురువారం డిఎస్పి రాజశేఖర్ రాజు తన కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. మాడుగుల పల్లి మండలం బొమ్మకల్లు గ్రామానికి చెందిన లొడంగి యాదగిరి మిర్యాలగూడ పట్టణంలో డిగ్రీ వరకు చదువుకున్నాడు. హైదరాబాద్ లో పలు ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం చేశారు. అనంతరం 2017లో మిర్యాలగూడ కు వచ్చి పలు ప్రవేట్ కంపెనీలలో పనిచేసేవాడు. 2024 నుంచి మిర్యాలగూడ ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో గోల్డ్ షాప్ యజమానులు తన ముత్తూట్ ఫైనాన్స్ వద్దకు వస్తు ఎక్కువ మొత్తంలో డబ్బులు కస్టమర్ లపై పెట్టి లోన్ రిలీజ్ చేయి అట్టి బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఇదే సమయంలో వారితో పరిచయం పెంచుకున్నాడు. శంకర్ అనే వ్యక్తి తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించుకోవడం కోసం వచ్చాడు. తనకు పరిచయస్తుడైన పోలేటి కనకాచారి ద్వారా మాడూరి ఉపేంద్ర చారిని పరిచయం చేసుకున్నాడు. ఈ క్రమంలో తాకట్టులో ఉన్న కొంత బంగారాన్ని విడిపించడం కొరకు శంకర్ కరెంట్ అకౌంట్ పనిచేయడం లేదని మాయ మాటలు చెప్పి ఉపేంద్ర చారి అకౌంట్ నుంచి రూ .9,60,000 యాదగిరి తన ఎకౌంటు లోకి ఏపిచ్చుకున్నాడు. ఎకౌంట్లో డబ్బులు పడగానే సదురు వ్యక్తి బంగారం రిలీజ్ ప్రాసెస్ కొరకు బ్యాంకుకు వెళ్ళగా అక్కడ నిందితుడు తన అకౌంట్లో ఉన్న డబ్బులు




సెండ్ కావడం లేదని మాయ మాటలు చెప్పి రేపు రావాలని సూచించాడు. ఇలా మోసం చేసిన డబ్బులను నిందితుడు క్రికెట్ బెట్టింగ్లో పెట్టాడు. మోసపోయానని గ్రహించిన బాధితుడు ఉపేంద్ర చారి ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడు నీ పట్టుకొని తమదైన శైలిలో విచారించగా నేరాలను ఒప్పుకున్నాడు. గతంలో కూడా యాదగిరి ఇదేవిధంగా సుధీర్ కుమార్ అనే వ్యక్తిని నమ్మించి మోసం చేసినట్లు వివరించారు. నిందితుడి వద్ద నుంచి రూ.400000, వివో ఫోన్ స్వాదీన మార్చుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ ఎం నాగభూషణరావు, ఎస్సై ఏ. సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రాజారాం, కానిస్టేబుల్స్ వీరబాబు, ప్రసాద్, నరసింహ లను మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## ఏపి డిప్యూటీ సీఎం పేరు మీద దివ్యాంగులకు విద్యా సామగ్రి పంపిణీ..

బోథ్, ప్రజాదర్బార్ మార్చ్ 5:బోథ్ నియోజకవర్గం ధన్నూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో హోలీ పండుగ సందర్భంగా దివ్యాంగులకు బ్యాగులు, వాటర్ బాటిల్స్, నోటుబుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ కార్యక్రమాన్ని పసుల రమేష్ నిర్వహించారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అభిమానంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ చేతుల మీదుగా నిర్వహించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడంతో స్కూల్ పిల్లలు, వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగులకు తోడ్పాటు అందించడం ద్వారా వారికి ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తమైంది. ఈ ధైర్యంగా ముందుకు సాగుతారని పేర్కొన్నారు. అంగవైకల్యం శరీరానికి మాత్రమే సంబంధించినదే గాని,



మనసుకు కాదని విద్యార్థులతో ముచ్చటించి వారికి ప్రోత్సాహం అందించారు.

## నిరుపేదల కోసమే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు




నిజాంసాగర్ (జుక్కల్) మార్చి 5, ప్రజాదర్బార్: నిరుపేదల కోసమే ఇందిరమ్మ ఇండ్లును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన నిరుపేదలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కృషితో మండలం అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాలలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. గ్రామాలలో ఇప్పటివరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణం పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,సర్పంచ్ లు గోరుగంటి సాయికిరణ్, కుమ్మరి రాములు,గంగి రమేష్ యాదవ్,గజ్జల జీవన్, కాంగ్రెస్ నాయకులు ఆతిక్,హన్మండ్లు,సాయగౌడ్, కాశయ్య, సిద్దుపటేల్,తోపిక్, సంతోష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేము నరేందర్ రెడ్డి ని కలసిన బొంతు రామ్మోహన్



నాచారం, మార్చి 5(ప్రజాదర్బార్ ) ఏఐసీసీ మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , అలాగే పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర మంత్రివర్గం సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా సేవలందించిన వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసిన సందర్భంగా గురువారం వారి నివాసంలో మాజీ మేయర్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బొంతు రామ్మోహన్, చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి లు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. వేం నరేందర్ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని కోకుంటున్నట్లు తెలిపారు.

## డిప్యూటీ సీఎం కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



రంగారెడ్డి 5 మార్చి (ప్రజాదర్బార్):- శంషాబాద్ జి. ఎమ్.ఆర్ అరేనా కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్రం ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కుమారుని వివాహం ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం డిప్యూటీ సీఎం సమక్షంలో నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఒక వ్యక్తి అరెస్ట్, ట్రాకర్ సీజ్,రిమాండ్ కు తరలింపు

ప్రజా దర్బార్ ప్రతినిధి. 05 ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఆలకుంట రాజు, తండ్రి రాములు, వయసు 41 సంవత్సరాలు, కులం వడ్డెర గ్రామం తిమ్మాపూర్ అను నతని ట్రాక్టర్ ను ఈ రోజున పట్టుకొని ఎల్లారెడ్డిపేట ఎస్సై కే రాహుల్ రెడ్డి కేసు నమోదు చేసి, అట్టి ట్రాక్టర్ డ్రైవర్ అయిన ఆలకుంట రాజు ను అరెస్టు చేసి శ్రీయుత గౌరవ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా మేజిస్ట్రేట్ గారు 14 రోజుల జ్యూడిషల్ రిమాండ్కు పంపనైనది. ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కే రాహుల్ రెడ్డి హెచ్చరించారు.




## రాయల్ ఎంక్లేవ్‌లో సీసీ రోడ్డు పనుల ప్రారంభం



అల్వాల్, మార్చి 5 (ప్రజాదర్బార్) : మచ్చ బొల్లారం పరిధిలోని రాయల్ ఎంక్లేవ్ స్ట్రీట్ నెంబర్ 8లో గురువారం రూ. 12.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులు మాజీ కార్పొరేటర్ జితేందర్ నాథ్ తో కలిసి ప్రారంభించారు. ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభమవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు రాజ్ జితేందర్ నాథ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో కొన్ని డ్రైనేజీ సమస్యలు ఇంకా పరిష్కారం కావాల్సి ఉందని, వాటిపై కూడా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్ రెడ్డి, వినయ్, శేఖర్, వీరేందర్, సురేందర్ రెడ్డి, అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సంపత్ యాదవ్, సందీప్ రెడ్డి, మురళి, వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిఎస్ఆర్ ఫ్యాక్టరీలో ముగిసిన చెరుకు క్రషింగ్



నిజాంసాగర్ (జుక్కల్) మార్చి5, ప్రజాదర్బార్: నిజాంసాగర్ మండలంలోని మాగి జిఎస్ఆర్ ఫ్యాక్టరీలో 2025-2026 సంవత్సరానికి గాను చెరుకు క్రషింగ్ విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా కేన్ క్యారియర్ వద్ద గురువారం ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించి ముగించారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు,కెన్ జనరల్ మేనేజర్ వెంగళ్ రెడ్డి మాట్లాడుతూ 4 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ చేసేందుకు లక్ష్యం పెట్టుకోగా 3లక్షల 95 వేల మెట్రిక్ టన్నుల చెరుకు క్రషింగ్ చేయడం జరిగిందన్నారు. సంగారెడ్డి,కామారెడ్డి,మెదక్, నిజామాబాద్ జిల్లాలోని 19 మండలాల పరిధిలోని 3,600 మంది రైతులు 9,800 ఎకరాలు చెరుకు పంటను సాగు చేయడం జరిగిందన్నారు. నవంబర్ 10వ తేదీన చెరుకు క్రషింగ్ ప్రారంభమై మార్చి5 వ తేదీతో క్రషింగ్ ముగిసిందన్నారు. చెరుకు క్రషింగ్ విజయవంతంగా జరిగేందుకు కృషి చేసిన రైతులు, కార్మికులు,సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ జిఎం రాజబాబు,ప్రాసెసింగ్ జిఎం సుబ్బారెడ్డి,ఇంజనీరింగ్ జిఎం శ్రీనాథ్, కేన్ మేనేజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు కొలన్ హన్మంత్ రెడ్డి కి ఆహ్వానం,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 5, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మరియు నల్లమల్లి ఆదర్శ మహిళా చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఈ నెల 18 బుధవారం నాడు ప్రగతి నగర్‌లోని శ్రీకృష్ణ గార్డెన్స్ ఏసీ ఫంక్షన్ హాల్లో జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొనవలసిందిగా కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (వాసవి క్లబ్ జోనల్ చైర్పర్సన్ ఉ ట్రస్ట్ ఫౌండర్ చైర్పర్సన్), దేవరశెట్టి స్రవంతి, రాధిక, అనంతలక్ష్మి (ప్రోగ్రాం కోఆర్డినేటర్స్), వాసవి క్లబ్ సమైక్యశక్తి ప్రగతి నగర్ అధ్యక్షులు ఉప్పల వినయ్, జనరల్ సెక్రటరీ పోలా వెంకట్, వాసవి క్లబ్ వనిత సమైక్యశక్తి అధ్యక్షురాలు పోలా సంధ్య పాల్గొన్నారు.

## స్టామ్ వాటర్ డ్రెయినేజ్ నిర్మాణంతో కాలనీకి శాశ్వత పరిష్కారం - బొంతు శ్రీదేవి

చారం, మార్చి 5(ప్రజాదర్బార్) స్టామ్ వాటర్ డ్రైనేజి నిర్మాణం తో కాలనికి శాశ్వత పరిష్కారం లభిస్తుంది అని మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలో ని బి.ఎన్. రెడ్డి నగర్ కాలనీలో 600 మి.మీ. వ్యాసార్ధంతో 250 మీటర్ల స్టార్మ్ వాటర్ డ్రెయినేజ్ పనులు ప్రారంభమైన సందర్భంగా బొంతు శ్రీదేవి యాదవ్ గురువారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన బొంతు శ్రీదేవి యాదవ్ ను కాలనీ వాసులు పార్క్ ఏర్పాటు చేయడం సహా పలు సమస్యలను వివరించారు. వాటిపై సానుకూలంగా స్పందించిన బొంతు శ్రీదేవి యాదవ్ సమస్యలను పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# సమస్యలే సవాళ్లుగా...!

**- పరకాల లో నేడు కొలువుకునున్న కొత్త పాలక వర్గం....**
**- కొత్త పాలక వర్గానికి స్వాగతం పలకనున్న సమస్యలు....?**
**- కత్తి మీద సాము కానున్న పారిశుద్ధం, తాగునీరు,జంక్షన్ల అభివృద్ధి, రోడ్లు,పార్కింగ్, అమలై అగిన నూతన భవన నిర్మాణాలు**




**పరకాల ప్రజాదర్బార్ మార్చ్** 5గత నెలలో జరిగిన పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసి చైర్మన్ గిరిని సొంతం చేసుకుంది. మున్సిపాలిటీ పరిపాలన సౌలభ్యం కొరకు నేడు కొత్త పాలకవర్గం కొలువుదీరనుంది. నూతన ఉత్సాహంతో ఉన్న కొత్త పాలకవర్గానికి పరకాల పట్టణంలో సమస్యలు పెను సవాళ్లను విసరానున్నాయి. ఈ సమస్యల సవాలులే కొత్త పాలకవర్గానికి ఘన స్వాగతం పలకనున్నాయి. ప్రధాన సమస్యలుగా పరకాల అభివృద్ధి పనుల మందగమనం, స్థానిక సమస్యల పరిష్కారంలో ఆలసత్వం, పట్టణంలో మురుగు నీటి కాలువల నిర్మాణం వాటి నిర్వహణ,పరిశుద్ధ పనులు, రహదారులు,పార్కింగ్, అంతర్గత రహదారులు, గత ప్రభుత్వంలో అమలైన నూతన భవనాల అసంపూర్తి నిర్మాణాలు వంటి విషయాలు ప్రస్తుత కొత్త పాలకవర్గానికి పెద్ద సవాలుగా నిలవనున్నాయి.! ఎక్కడ ఏమాత్రం చిన్న తేడా వచ్చిన ప్రజల అసంతృప్తిని ప్రతిపక్షాలు ప్రధాన ఆయుధంగా మార్చుకొనే పనిలో నిమగ్నం అయి ఉంటాయనేది వాస్తవం. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అభివృద్ధిని దశలవారీగా కొనసాగిస్తామని పట్టణానికి నిధులు తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ పెద్దలు చెబుతున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కట్టుబడి ఉన్నామని స్థానిక నాయకులు స్పష్టం చేస్తుండగా ఏ మేరకు సఫలీకృతం అవుతారో అనేది కాలమే సమాధానం ఇస్తుంది.

**పారిశుద్ధ్య లోపమే ప్రధాన శత్రువు**

పరకాల మున్సిపాలిటీ పారిశుద్ధ్య నిర్వహణ ప్రధాన సమస్యగా తయారైంది. డ్రైనేజీలా నిత్యం శుభ్రం చేయకపోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిల్వ ఉంటుంది. అదేవిధంగా విచ్చలవిడిగా చెత్త డంపింగ్ తో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ,మలేరియా టైఫాయిడ్ వంటి ఎన్నో వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలో ఉన్న 22 వార్డుల్లో ఎక్కడ చూసినా ఖాళీ ప్రదేశాల్లో చెత్త చెదారం దర్శనమిస్తు పందులకు నిలయంగా మారాయి. మురుగు కాలువల నిర్మాణం లేకపోవడం వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి.హృదయ్ పథకం కింద మురుగు కాలువల నిర్మాణం అసంపూర్తిగా కొనసాగుతుంది ఆ పనులను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం నూతన పాలకువర్గం పైన ఉంది.

**ఇరుకైన రోడ్లు, జంక్షన్ జాములు, పార్కింగ్ కు కరువు**





పరకాల మున్సిపాలిటీలో ఇరుకుగా ఉండే వీధులకు తోడు, ప్రధాన రహదారులలో పార్కింగ్ ప్రధాన సమస్యగా ఉంది. ప్రధాన జంక్షన్ల అభివృద్ధి లేకపోవడంతో నిత్యం జంక్షన్ల జాములు తప్పడం లేదు. వాణిజ్య సముదాయలు ఉన్నచోట వాహనాదారులు రోడ్ల మీదనే పార్కింగ్ చేయాల్సినా పరిస్థితి వస్తుంది. రహదారుల వెడల్పు, జంక్షన్లో అభివృద్ధి, పట్టణంలో ఎక్కడైనా ఖాళీ స్థలాలు చూసి పార్కింగ్ ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుంది అనేది మెజారిటీ పట్టణవాసుల అభిప్రాయం.

**సగంలోనే నిలిచిపోయిన నిర్మాణాలు:**

పట్టణంలో గత ప్రభుత్వంలో చిరు వ్యాపారుల కోసం భవన సముదాయం మంజూరు చేశారు. వ్యాపారుల భవన సముదాయం 80 శాతం పూర్తి అయ్యాయి. కానీ మిగతా పనిని పూర్తి చేసి వినియోగం లోకి తీసుకు రావాల్సి ఉండగా జాప్యం ఎందుకు జరుగుతుందో అర్థం కానీ పరిస్థితి. నిధులు లేక నిలిచిపోయాయా...? లేక రాజకీయ కారణాలా....? అనే చర్చ బలంగానే వినిపిస్తోంది.గత ప్రభుత్వం చిరు వ్యాపారుల భవన సముదాయం కోసం సిఎస్ఆర్ నిధుల నుండి 1.40 కోట్ల ను మంజూరు చేసింది. ఈ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు దాటగా ఇంకా పనులు మొదలు కాలేదు పాత గుత్తేదారు పనిచేయకపోతే వేరే గుత్తేదారుకు అప్పగించాలి అలా కాకుండా వదిలేయడంతో భవనాల కోసం వెచ్చించిన ప్రజాధనం వృధా అయ్యి అభివృద్ధి కుంటు పడింది. ఈ సమస్య పైన నూతన పాలక వర్గం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ..



**శామీర్ పెట,మార్చి05 (ప్రజా దర్బార్):**మూడుచింతలపల్లి మున్సిపల్ ఉద్దమర్రిలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు పొట్టి గారి సుగుణమ్మ, ముక్కెర్ల కమలమ్మ, పంజాల స్వాతి, పొట్టిగారి శైలజలకు ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, ఎంసీపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం హాజరయ్యి ,భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని, అర్హులైన ప్రతి పేద కుటుంబం ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని వారు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దోసకాయల లతా, శ్రీలత, రాజీ గళ్ళలతా, పాపిరెడ్డి, బొమ్మలపల్లి మల్లేష్, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, దామోదర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు వేణుగోపాలరావు, హౌసింగ్ ఏఈ కమలాకర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్‌రెడ్డిని కలిసిన బిఎస్ఆర్



**తాండూరు మార్చి 5( ప్రజా దర్బార్)** కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా ఎంపికైన వేం నరేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ అభ్యర్థిగా ఖరారైన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుతో తాండూర్ అభివృద్ధి పై చర్చించారు.

# యశోద ఆసుపత్రిలో రోబోటిక్ శస్త్ర చికిత్సతో విజయవంతంగా మోకాలు మార్పిడి

**-శస్త్రచికిత్స చేసిన రోజే నడిచిన 78 ఏళ్ల మహిళ**
**- డాక్టర్ విక్రమ్ భైరి ఆధ్వర్యంలో విజయవంతమైన చికిత్స**

**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 05** :సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఆర్థోపెడిక్ సర్జన్,రోబోటిక్ జాయింట్ నీ రీప్లేస్ మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ విక్రమ్ భైరి ఆధ్వర్యంలో అరుదైన రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక బైపాస్ రోడ్డు పక్కన ఉన్న సంకల్ప్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విక్రమ్ భైరి మాట్లాడుతూ..మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్న 78 ఏళ్ల రాజలక్ష్మి అనే మహిళకు రోబోటిక్ జాయింట్ నీ రిప్లేస్ మెంట్ శస్త్రచికిత్స చేసిన సాయంత్రానికే ఆమె ఆరోగ్యంగా నడుచుకుంటూ వెళ్లినట్లు తెలిపారు. ఈ శస్త్రచికిత్స జరిగి ఇప్పటికి ఐదు నెలలు అయ్యిందని కాని ఆమెకు ఎలాంటి కాళ్ల,కీళ్ల నొప్పులు లేకుండా మునుపటిలాగే మెరుగ్గా నడవగలుగుతున్నారని వెల్లడించారు. తన వద్దకు వచ్చే రోగులకు మోకాళ్ల నొప్పులకు సంబంధించి ఉపశమనం కలిగేలా చికిత్స అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. శస్త్రచికిత్స అనంతరం ఫిజియోథెరపీ చేయించుకోవడం




చాలా ముఖ్యమని అలాగే ఒత్తిడికి లోనుకాకుండా ఉంటే త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం శస్త్రచికిత్స చేయించుకున్న రాజలక్ష్మి మాట్లాడుతూ...మోకాళ్ల నొప్పుల కారణంగా నడవడం కూడా కష్టంగా ఉండేదని,ప్రతి అడుగులోనూ తీవ్రమైన నొప్పి అనుభవించాల్సి వచ్చేదని చెప్పారు.అనంతరం సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలోని డాక్టర్ విక్రమ్ భైరిని సంప్రదించి రోబోటిక్ జాయింట్ నీ రీప్లేస్ మెంట్ శస్త్రచికిత్స చేయించుకున్నామని తెలిపారు.డాక్టర్ విక్రమ్ భైరి ఆధ్వర్యంలో వైద్యులు సొంత వారిలా చూసుకొని శస్త్రచికిత్స చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం ఎలాంటి నొప్పులు లేకుండా అన్ని పనులు చేసుకుంటూ సాధారణంగా జీవనం సాగిస్తున్నామని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యశోద ఆస్పత్రి మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి,సీనియర్ మేనేజర్ వెంకట్ , ఎగ్జిక్యూటివ్ రవితేజ,తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లతో మెరుగైన ఉపాధి

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 5:**అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల(ఏటీసీ)తో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.గురువారం ఆలేరు మండల కేంద్రంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను ఆయన సందర్శించి పరికరాలను పరిశీలించారు.బోధన తీరు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అధ్యాపకులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్యను ప్రభుత్వం అందిస్తోందన్నారు.సెంటర్‌లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రభుత్వం అందిస్తున్న వృత్తి విద్యా,సాంకేతిక



కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఈ సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఇందులో కోర్సులు ఉంటాయని, విద్యార్థులకు బోధన కోసం ఏర్పాటు చేసిన పరికరాలు చాలా బాగునాన్నయని తెలిపారు.విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని కోర్సులు పూర్తి చేసి ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఆలేరు ఐటిఐ ని తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు.ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండి,సరి కొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటితే ఎంతో స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.కలెక్టర్ వెంట ప్రిన్సిపాల్ హరికృష్ణ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మండల తహసిల్దార్ ఆంజనేయులు,ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు, పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

**- మిడ్ డే మీల్స్ మెనూ ప్రకారం అందజేయాలి**
**- ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా ఉండాలి**

**రామారెడ్డి, 05మార్చి, ( ప్రజాదర్బార్ )** : ఇందిరమ్మ ఇళ్లలో పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్ గురువారం ఈ సందర్శనల్లో నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై ఆదేశాలు జారీ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,లబ్ధిదారు లు మెరుగు లక్ష్మీ, రాజయ్యలు నిర్మించుకుంటున్న ఇళ్ల పురోగతిని పరామర్శించి, నాణ్యమైన పద్ధతి లో త్వరగతిలో పూర్తి చేయాలని, ఉగాది పండుగ లోగా ప్రారంభోత్స వాలకు సిద్ధం చేయాలని అన్నా రు. ప్రభుత్వ పథకాల ద్వారా అందుతు న్న సౌక ర్యాలపై ఆరా తీసి, లబ్ధిదా రుల సంసిద్ధతను పరిశీలించారు. పాఠశాల వంటగది, పోషకాహార తనిఖీలు అనంతరం గొల్లపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగదిని పరిశీలించారు. విద్యార్థు లకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించే తీరు, సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసు కున్నారు. రాగి జావా సరఫరా, ప్రభుత్వ మార్గదర్శకాల పాటిస్తూ పోషకాహారం అందేలా చూడాలని అధికా రులకు స్పష్టమైన సూచన లు జారీ చేశారు.మౌలిక సదుపా యాలు, విద్యార్థుల అభ్యాస పరిశీలన పాఠశాల



నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల వివరాలు సేకరించిన కలెక్టర్ పరిశుభ్రత, నాణ్య ఆహారం, విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించి, నోట్ బుక్స్ అందజేసి అవసర సూచనలు చేశారు.వారితో లెక్కలు చేయించి, ఇంగ్లీష్ పాఠాలు చదివించి, చురుకుగా పాల్గొన్నందు కు అభినందించారు. ఉపాధ్యాయు లకు సూచనలు చేశారు.విద్యార్థులు పాఠాలు బాగా అభ్యసించి మంచి ఫలితాలు సాధించాలని, ఉపాధ్యాయులు అభ్యాస నైపుణ్యాలను మరింత పెంపొందించేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీణ, తహసి ల్దార్, పీడీ హౌసింగ్ విజయపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ ఏసీపీ లపై కలెక్టర్ కు ఫిర్యాదు

**- ఆర్డిఓ ఏసీపీ లపై వెంటనే చర్యలు తీసుకోవాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి**

**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 05:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, మరియు జిల్లా ఎన్నికల అధికారి రంగారెడ్డి జిల్లా గారికి కలసి మున్సిపల్ ఎన్నికలు – 2026, ఎన్నికల నియమావళిని యదేచ్ఛగా ఉల్లంఘించిన స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై విచారణ, కేసు నమోదు మరియు చట్టపరమైన చర్యలకై మరియు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీస్ ఏసిపి ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై తగు చర్యలకై మరియు వారిని విదులనుండి తప్పించటకై జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ బృందం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ 13 మంది కౌన్సిలర్లను గెలిపించుకోగా స్వతంత్ర అభ్యర్థి మరియు బిజెపి పార్టీ అభ్యర్థి మద్దతుతో కలిసి చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నిక జరుగుతుండగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ అనంతరెడ్డి, పోలీస్



శాఖ ఏసిపి కేపీవి రాజు తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహించి నందుకుగాను వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పై కూడా ఎన్నికల నియమావళి ఉల్లంఘించినందుకు చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ కృపష్, జిల్లా యూత్ నాయకులు మంద సురేష్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిఆర్ఎస్వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, మాజీ కౌన్సిల్లరు వనము శ్రీనివాస్, నారగిని సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్వి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు మడుపు శివ సాయి, కాకి రవీందర్ ముదిరాజ్, నర్సిగల ప్రవీణ్, కాకి సంతిష్, మహీందర్ ముదిరాజ్, లక్ష్మణ్, నాని, పవన్ గౌడ్, యాచారం సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీటర్ రీడర్స్ మహా ధర్నా లో

**- పట్టించుకోని అధికారులు**

**తుర్కయంజాల్, మార్చి 5( ప్రజా దర్బార్)** ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్, ఇంజాపూర్ సెక్షన్ లో కొనసాగుతున్న మీటర్ రీడింగ్ మహాధర్నా ను గురువారం సరూర్నగర్ సర్కిల్ ఇబ్రహీంపట్నం డివిజన్లో టీజీ ఎస్పీడీసీఎల్ అధికారులు ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తు, భయం ప్రాంతులకు గురిచేసి చాలా ఒత్తిడి చేస్తున్నారన్ని, తెలియజేశారు. మీటర్ రీడర్లు తమ సమస్యల పరిష్కారం కోసం మహా ధర్నా కొనసాగించారు. వారు మాట్లాడుతూ, అధికారులు ఈ సమస్యను పట్టించుకోకుండా, ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని వెంటనే ఈ సమస్యలు పరిష్కరించాలని అధికారుల నిర్లక్ష్యన్ని ఆపాలని




మీటర్ రీడర్లు డిమాండ్ చేస్తూ, ప్రభుత్వన్ని మరియు ఉన్నతాధికారులను కోరుచున్నారు.

# క్రమశిక్షణతో చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

**- ఎలిమినేటి నరసింహారెడ్డి**

**తుర్కయంజాల్ 5(ప్రజాదర్బార్ )** ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్, రాగన్నగూడ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తొర్రూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు గురువారం ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో, రైటింగ్ ప్యాడ్స్ పెన్నులు పరీక్ష రాసే సామాగ్రిని అందజేసి విద్యార్థులకు విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని నింపారు. వారు మాట్లాడుతూ,పదవ తరగతి విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ అని, క్రమ శిక్షణతో చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, టీమ్ ఏఎన్ఆర్ సభ్యులు, విద్యార్థులు,పాల్గొన్నారు.



# "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులతో సమీక్ష





**ప్రజాదర్బార్,కరీంనగర్ :**ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు జిల్లాలో చేపట్టనున్న "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై గురువారం కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐదు దశల్లో 99 రోజులపాటు "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక" కార్యక్రమ నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సంసిద్ధం కావాలన్నారు. శాఖల వారీగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఏప్రిల్ 2న గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించాలని తెలిపారు. ఏప్రిల్ 16న మండల స్థాయి, మే 2న నియోజకవర్గ స్థాయి, మే 22న జిల్లాస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఈ సభల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేకూరుస్తున్న లబ్ధి, వివిధ పథకాల గురించి వివరించాలని తెలిపారు. శాఖల వారీగా 10 వారాలపాటు అమలు చేసే ప్రత్యేక కార్యాచరణను పరిశీలించి పలు సూచనలు చేశారు. శాఖల వారీగా 10 రకాల అంశాలతో 99 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ప్రణాళిక శాఖ నోడల్ గా వ్యవహరిస్తుందని తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్ క్లియరెన్స్, ఆరోగ్యం, అరైవ్-అలైవ్, సంక్షేమం, పిల్లల భద్రత- మత్తు పదార్థాల నిర్మూలన, రైతు సంక్షేమం- వ్యవసాయం, విద్య, యువత- క్రీడలు, మహిళలు పర్యావరణం అంశాల్లో నిర్వహించిన కార్యక్రమాలపై యాక్షన్ ప్లాన్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, ముఖ్య ప్రణాళిక అధికారి రామ్ దత్తారెడ్డి, జడ్పీ సీఈవో శ్రీనివాస్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఆత్మగౌరవందెబ్బతీసేలా విద్యా కమిషన్ నివేదిక, PRTU తెలంగాణనాగర్‌కర్నూల్జిల్లామహిళాఅధ్యక్షురాలు పుష్పవతి,



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 5 (ప్రజా దర్బార్)** తెలంగాణవిద్యాకమిషన్ చేసిన కొన్ని సూచనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ౹ాౕఖ తెలంగాణన ాగర్‌కర్నూల్జిల్లామహిళాఅధ్యక్షురాలు పుష్పవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి తెలిపారు. గౌరవ అధ్యక్షుడు అమర్ సింహా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ సంయుక్తంగా గురువారం విడుదల చేసిన పత్రికాప్రకటనలో ఈవిషయాన్ని వెల్లడించారు .భవిష్యత్ పౌరులనుతీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, సమాజ నిర్మాణంలో వారిసేవలుఅమూల్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం అనేది దేశ భవిష్యత్తుకుపెట్టుబడిగా భావించాలని అన్నారు. మానవ వనరులను తయారు చేసే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పేర్కొన్నారు.తెలంగాణ విద్యా విధానం--2026 పేరుతో విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్ర విద్యా ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేయాల్సి ఉన్నప్పటికీ, అందులోఉపాధ్యాయుల వేతనాలు, ప్రమోషన్లు,నియామకాలపై చేసిన వ్యాఖ్యలు ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్నిదెబ్బతీసేలా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు.విద్యా గణాంకాల ఆధారంగా మదింపు చేయడం వల్ల విద్యారంగంలో అనారోగ్యకరమైన పోటీ పరిస్థితులుఏర్పడతాయని పేర్కొన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒకప్రధానోపాధ్యాయుడు మరియు కనీసం నలుగురుఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రవాణా సౌకర్యం, డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్య, పాఠశాలలలో మౌలిక వసతులు, వృత్తి విద్య, క్రీడా విద్య వంటి అంశాలను బలోపేతం చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా విద్యా విధానం ఉండాలని కోరారు.అదేవిధంగా రాబోయే నియామకాలలో కాంట్రాక్ట్ విధానం తీసుకురావడం, అప్రెంటిషిప్ విధానం కొనసాగించడం, రెగ్యులర్నియామకాలను తగ్గించడం వంటి అంశాలు నిరుద్యోగ యువతను మరియు ఉపాధ్యాయులను అవమానించేలా ఉన్నాయనివిమర్శించారు.కాబట్టి విద్యా కమిషన్ నివేదికలోని ఈ అంశాలను వెంటనే సవరిస్తూ, విద్యారంగ నిపుణుల సూచనలు తీసుకొని మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బాధితుల్లో భరోసా నింపడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం

## - పారదర్శక సేవలతో ప్రజల మన్ననలు పొందాలి

## - ధర్మసాగర్ రక్షకభట నిలయంలో కమిషనర్ ఆకస్మిక తనిఖీ




**వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)05మార్చి:** వరంగల్ పోలీసు విభాగపు అధిపతి సన్ ప్రీత్ సింగ్ గురువారం ధర్మసాగర్ రక్షకభట నిలయాన్ని సందర్శించి అక్కడి పరిపాలన, శాంతిభద్రతల తీరును క్షుణ్ణంగా సమీక్షించారు. బాధితులు తమ సమస్యలతో రక్షకభట నిలయానికి వచ్చినప్పుడు వారికి తక్షణమే న్యాయం జరుగుతుందనే బలమైన నమ్మకాన్ని కలిగించాలని, వారి పట్ల మానవత్వంతో స్పందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తొలుత కార్యాలయానికి చేరుకున్న ఆయనకు వృత్తాధికారి శ్రీధర్ రావు పుష్పగుచ్ఛం అందించి సాదర స్వాగతం పలికారు. రక్షకభట నిలయ పరిధిలోని గ్రామాల స్థితిగతులు, ప్రజల జీవన విధానం, నేరాల సరళి, పాత నేరస్థుల కదలికలు, గస్తీ పనితీరు, దస్త్రాల నిర్వహణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా, పారదర్శకతతో వ్యవహరిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొనాలని స్పష్టం చేశారు. బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధ్యులను చట్టపరంగా కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ ఉప పోలీసు కమిషనర్ దార కవిత, కాజీపేట సహాయక పోలీసు కమిషనర్ ప్రశాంత్ రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్నల డబ్బులు రైతుల ఖాతాలలో వెంటనే వేయాలి

## - అఖిల పక్ష నాయకుల డిమాండ్



గాంధారి మార్చ్ 5 ప్రజా దర్బార్ అఖిలపక్షం ఆధ్వర్యంలో గురువారం రోజున గాంధారి మండల కేంద్రంలో మొక్కజొన్న డబ్బులు రైతుల ఖాతాలో వేయాలని భారి ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ రైతులు ఆరు కాలం చెమటోడ్చి కష్టపడి పండించిన పంటలను దళారులకు అమ్ముకుంటే మోసపోతామని ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో ప్రభుత్వానికి అమ్ముకుంటే మూడు నెలలు గడుస్తున్నా రైతుల ఖాతాల్లో డబ్బులు వేయకపోవడం సిగ్గుచేటు ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు గారు స్పందించి రైతుల ఖాతాల్లో వెంటనే మొక్కజొన్న డబ్బులను వేయాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా మార్కెట్ డి ఎం గారు ఫోన్లో స్పందించి వారం రోజుల లోపల రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది వారి హామీ మేరకు ధర్నా విరమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు జన సాయిబాబా బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు,రెడ్డి రాజులు బిజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మచ్చర్ల శ్రీకాంత్ బిజేపీ పట్టణ అధ్యక్షులు గంగి రమేష్ బి ఆర్ ఎస్ పార్టీ నాగ్లూరు గ్రామ అధ్యక్షుడు సాయిలు పోతంగల్ కిషన్ రావు,మధుసూదన్, శంకర్ రావు,మాధవరావు, విడిసి చైర్మన్ స్వామి,ప్రభాకర్,సుమన్,రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు

# దరోగపల్లి రహదారిలోని చెట్ల పొదల తొలగింపు...

**పెంచికల్పేట్, మార్చి5(ప్రజాదర్బార్ ):** దరోగపల్లి గ్రామ ప్రధాన రహదారిపై ఇరువైపులా పెరిగిన చెట్ల పొదలను తొలగించి సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్ వాహనదారుల సమస్యలను పరిష్కరించారు.గ్రామస్థులు పొదల వల్ల రహదారి ప్రయాణం ప్రమాదకరంగా మారిందని సర్పంచ్‌కు విన్నవించగా, ఆమె తక్షణమే స్పందించి పంచాయతీ సిబ్బందితో చెట్ల పొదలను పూర్తిగా తొలగించి రహదారిని మెరుగుపరిచారు. గ్రామస్థులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# జోరుగా అక్రమ ఇసుక రవాణా

## - అధికారుల మౌనం అనుమానాస్పదం



భీమదేవరపల్లి, మార్చి 05, ప్రజా దర్బార్మండలంలోని కొత్తకొండ గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ వాగు అక్రమ ఇసుక రవాణాకు కేంద్రబిందువుగా మారింది. రాత్రింబవళ్లు ట్రాక్టర్లు,టిప్పర్లు గర్జిస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల స్పందన మాత్రం కనిపించకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. ఒకవైపు అధికారులు నిబంధనలు పాటించాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ, వాటిని అమలు చేయడంలో మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం ప్రకారం ప్రతిరోజూ వాగు నుంచి భారీ స్థాయిలో ఇసుకను తరలిస్తున్నారు. అనుమతులు లేకుండా నిబంధనలు పట్టించుకోకుండా జరుగుతున్న ఈ దోపిడీ కారణంగా వాగు పరిసరాల్లో గుంతలు పెరిగిపోతున్నాయి. దీంతో భూగర్భ జలాలు తగ్గిపోతాయని, పంటభూములు ప్రమాదంలో పడతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మామూలు మత్తులో అధికారులు.?

ఇసుక రవాణా విషయమై రెవెన్యూ, పోలీసు,మైనింగ్ శాఖల అధికారులు కనీసం ఒకసారి అయినా పరిశీలనకు రావాల్సి ఉన్నా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశంగా మారింది. స్థానికులు మామూలు మత్తులోనే అధికారులు కళ్లుమూస్తున్నారనే ఆరోపణలు గుప్పిస్తున్నారు. రాత్రివేళల్లో వాహనాలు వరుసగా తిరుగుతున్నా చెక్‌పోస్టులు మాత్రం నిశ్శబ్దంగా ఉండటం అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

పర్యావరణానికి ముప్పుఅక్రమ ఇసుక తవ్వకాల వల్ల వాగు లోతు పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వేసవిలో తాగునీటి సమస్య తీవ్రం అవుతుందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పశువులకు నీరు లేక ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని గ్రామ పెద్దలు చెబుతున్నారు.

### చర్యలు ఎప్పుడూ?

గ్రామ ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే ఎల్లమ్మ వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణాపై దర్యాప్తు చేపట్టి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# హైదరాబాద్‌లో హార్ట్ స్ట్రోక్‌తో హెడ్ కానిస్టేబుల్ మృతి



**రామారెడ్డి, 05మార్చి, ( ప్రజాదర్బార్ )** :రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పి.కృష్ణమూర్తి గురువారం తెల్లవారుజామున తన నగర స్వగృహంలో గుండె సంబందీత అనారోగ్యా నికి గురయి మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కాని. స్టేబుల్‌గా పనిచేస్తున్న పి.కృష్ణమూర్తి (వయస్సు సుమారు (57) ఉదయం తన హైదరాబాద్‌లోని నివాసంలో ఆకస్మికంగా హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందారు. కుటుంబ సభ్యుల సమాచారం ప్రకారం, ఆయన ఉదయం లేచి సాధారణ కార్యక్రమాల్లో ఉండగా ఒక్కసారిగా ఆరోగ్యం దెబ్బతింటూ అక్క డికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వెంటనే స్థానికు లు, కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించినా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవికారించారు.కుటుంబ నేపథ్యం పి.కృష్ణమూర్తి భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. ఆయన రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో చాలా సంవత్సరాలు గా సేవలందిస్తూ స్థానికుల మధ్య మంచి అభిప్రా యం తెచ్చుకున్నారు. ఈ విషాదకర సంఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగారు. సహచరులు, స్థానిక పోలీసు అధికారులు ఆయన మరణాన్ని దిగ్భ్రాంతికరంగా పేర్కొన్నారు. రామా రెడ్డి పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్, స్థానిక ఎస్పీ కార్యా లయం నుంచి సిబ్బంది సంఘటనా స్థలానికి చేరు కుని పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆసుప త్రికి తరలించారు. ఆయన సేవలకు స్థానిక పోలీస్ శాఖ సంతాపం తెలిపారు. ఈ ఘటనపై హైదరాబా ద్ పోలీసు కమిషనర్ కార్యాలయం దృష్టి పెట్టింది.

# ఇంటర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 5:**జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం ఆలేరు మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను,సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం తనిఖీ చేశారు.ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలన్నారు.మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరిన కాంగ్రెస్ నాయకులు



**శామీర్ పెట,మార్చి05(ప్రజాదర్బార్):** మూడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ జె. పవన్ కుమార్‌ను గురువారం కాంగ్రెస్ నాయకులు కలిసి గ్రామంలోని పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా గ్రామంలో వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం, శానిటేషన్ చర్యలను మెరుగుపరచడం, బ్లీచింగ్ పౌడర్ మరియు శానిటైజర్ చల్లడం వంటి పనులు వెంటనే చేపట్టాలని కోరారు. దోమల కారణంగా అనేక వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నాయకులు కమిషనర్‌కు వినతిలో తెలిపారు.గ్రామంలో శుభ్రత చర్యలు చేపట్టి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కూడా కోరారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు కాంగ్రెస్ కంటెస్టెడ్ అభ్యర్థి జెర్రీ పోతుల నరసింహులు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, హరిబాబు, సాయి, జె. వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆగర్‌గూడలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**పెంచికల్ పేట్,మార్చి 5(ప్రజాదర్బార్ ):** గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభలను వెలికితీసేందుకు క్రీడలు గణనీయమైన పాత్ర పోషిస్తాయని నాయకులు అభిప్రాయపడ్డారు. మండలంలోని ఆగర్‌గూడ గ్రామంలో ఏమ్మెల్సీ దండే విఠల్, మాజీ జడ్పీటీసీ సముద్రాల సరిత రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ అల్లూరి రాజేశ్వరీ రాజు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ అభ్యసించి రాణించాలని, గెలుపు-పరాజితాలను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఏమ్మెల్సీ దండే విఠల్, సముద్రాల సరిత రాజన్నలు క్రీడల పట్ల చూపుతున్న ఆసక్తి, యువతకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని గ్రామస్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పెంచికల్పేట్ సర్పంచ్ షేక్ ఉస్మాన్, ఆగర్‌గూడ ఉపసర్పంచ్ వినోద్, పోతేపల్లి మాజీ సర్పంచ్ దాసరి చంద్రమౌళి, మండల నాయకులు శంకర్‌గౌడ్, చంద్రకాంత్, భుజంగరావు, సాకారం, శ్రీను, అంజన్న, సదన్నలు సహా ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తో చీకటి ఒప్పందాల నాయకులను సస్పెండ్ చేయాలి

**- మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి కారణశీ కాకిరాల, కిశోర్ రెడ్డిలు - కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు**



**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (తొర్రూరు) మార్చి 05 (ప్రజాదర్బార్):** కాంగ్రెస్ లో కొనసాగుతున్నట్లు నటిస్తూ బీఆర్ఎస్ పార్టీతో చీకటి స్నేహం చేస్తున్న నాయకులు కాకిరాల హరి ప్రసాద్ రావు, రామసహాయం కృష్ణ కిశోర్ రెడ్డి లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు అధిష్టానాన్ని కోరారు. డివిజన్ కేంద్రంలోని డాక్టర్ సోమేశ్వరరావు నివాసంలో గురువారం కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో బరిలో నిలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు వారి ఓటమికి గల కారణాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర రావు మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడామని, ఇరువురు పార్టీ ద్రోహులు బీ ఆర్ ఎస్ తో కుమ్మక్కై పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీ పీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిలు దృష్టి సారించడంతో నియోజకవర్గంలో ఎలాంటి భూ, ఇసుక, పోలీస్ సెటిల్మెంట్లు, ఇతర దందాలు జరగడంలేదన్నారు. దందాలకు, అక్రమ వసూళ్లకు, సెటిల్మెంట్లకు కేరాఫ్ గా నిలిచే ఇరువురు నాయకులకు అది మింగుడు పడలేదన్నారు. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా కాంగ్రెస్ పార్టీని బలహీనపరిస్తేనే తమకు అడ్డు ఉండదని భావించి ప్రతిపక్షంతో చేతులు కలిపి ఎన్నికల్లో అభ్యర్థుల ఓటమికి కారణమయ్యారని స్పష్టం చేశారు. ముమ్మాటికీ కాకిరాల హరిప్రసాద్ రావు, రామ సహాయం కృష్ణ కిశోర్ రెడ్డిలది ద్రోహ చరిత్ర అని, అడుగడుగునా వెన్నుపోట్లు.. అనుక్షణం అబద్ధాలు.. వారి రాజకీయ ప్రస్థానమే ద్రోహాల పుట్ట అని దుయ్యబట్టారు. ద్రోహ బుద్ధి అనేది వారి డీఎన్ఏలోనే ఉందన్నారు. బీ ఆర్ ఎస్ కు కొమ్ముకాస్తూ, కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కుట్రలు చేసినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో, పంచాయతీ ఎన్నికల్లో 7 స్థానాల్లో పార్టీ అభ్యర్థుల ఓటమికి కాకిరాల, కిషోర్ రెడ్డి లే కారణమన్నారు. వారికి బాధ్యత అప్పగించిన వార్డుల్లో, ఇతర వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఓడించారన్నారు. వారి తీరు వల్ల పార్టీకి జరుగుతున్న నష్టం పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిలకు వివరించామన్నారు. పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను సర్పంచులుగా నిలిపి గెలిపించారని, వారిని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులుగా చూపించే ప్రయత్నం చేశారన్నారు. మున్సిపల్ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కారణమైన రామ సహాయం కిషోర్ రెడ్డి, కాకిరాల హరిప్రసాద్ లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. దీనిపై కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. వారు పార్టీలో ఉండటం వల్ల పార్టీకి లాభం జరగకపోగా నష్టం ఎక్కువగా జరుగుతోందని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో హరి ప్రసాద్ రావు, కృష్ణ కిషోర్ రెడ్డిలకు సంబంధాలు ఉన్నాయన్నారు. వీరు పెట్టిన అభ్యర్థులకు దయాకర్ రావు మద్దతు పలికాడని, దానికి సంబంధించిన వీడియో ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. కాంగ్రెస్ మహిళ నాయకురాలు పంజా కల్పన మాట్లాడుతూ కాకిరాల,కిషోర్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని, అలాంటి నమ్మకద్రోహులను పార్టీ నుండి తరిమి కాంగ్రెస్ ను కాపాడుకోవాలన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు నిలబెట్టిన అభ్యర్థులను ఓడిస్తామని తమతో పలుసార్లు చెప్పారని, వారు ఈనాడు పార్టీ కోసం పనిచేయలేదని, ఇలాంటి చీడపురుగులను పార్టీ నుండి తరిమి వేయాలని అధిష్టానాన్ని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జలగం శ్రీనివాస్, చెవిటి సధాకర్, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, సురేందర్ రాజు, జాటోత్ రవి నాయక్, వెంకన్న యాదవ్, వెన్నెం సోమిరెడ్డి, గూడెల్లి రామచంద్రయ్య, మోకాటి వెంకన్న, ధర్మారపు కిరణ్, వెంకట్ రెడ్డి, జిలుకర సురేందర్, తూర్పాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరికి గోటీ తలంబ్రాలు




**బూర్గంపాడు ప్రజాదర్బార్ మార్చి 5**శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సారపాక గాంధీనగర్ లోని శ్రీకృష్ణ మందిర్ సేవా సమితి ఆలయ భక్త బృందం గూటితో వలచిన తలంబ్రాలను గురువారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయం లో అందజేశారు. సారపాక గాంధీనగర్ శ్రీకృష్ణ మందిర్ సేవా సమితి ఆలయంలో భక్తబృందం నెల రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో తోటి తో తలంబ్రాలు వలచి వాటిని రాములోడికి రామ కీర్తనలతో పాదయాత్రగా వెళ్లి అందజేశారు. ప్రతి సంవత్సరం సేవా సమితి ఆధ్వర్యంలో రాములోరికి గోటితో వలచిన తలంబ్రాలు అందిస్తూ వస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు నాగభూషయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బండారు సత్యనారాయణ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఐనాపూర్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**కొమురవెల్లి మార్చి 05 (ప్రజాదర్బార్)** :మండలంలోని ఐనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులను నిర్వర్తించి అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, రాబోవు కాలంలో పిల్లలు ఉపాధ్యాయులు చెప్పింది మంచిగా విని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా డీఈఓ గా ఎ.రేవతి, ప్రధానోపాధ్యాయులుగా సిహెచ్ సాయి గౌతమ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోళ్లపరల అక్రమ నిర్మాణాలపై భీమనపల్లిలో ఆందోళన -- సర్పంచ్ రాజీనామా చేయాలంటూ ధర్నా


**- గ్రామసభ తీర్మానం అమలు చేయలేదని ఆరోపణ -- సర్పంచ్‌పై గ్రామస్థుల ఆగ్రహం - "సర్పంచ్ రాజీనామా చేస్తావా... కోళ్లపరలు తొలగిస్తావా" -- పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన - కోళ్లపరల వివాదం వేడెక్కింది -- మాజీ ఎంపీటీసీ విష్ణు తీవ్ర విమర్శలు - అక్రమ కోళ్లఫారాలపై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం: గ్రామస్థుల హెచ్చరిక**



**మర్రిగూడ, మార్చి 05 (ప్రజా దర్బార్):** మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో అక్రమంగా నిర్మించిన కోళ్లపరల నిర్మాణాలపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం చేశారు. గ్రామంలో అనుమతులు లేకుండా కోళ్లపరలు నిర్మించడం వల్ల గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, దీనిపై సర్పంచ్ చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్థులు అసంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామసభలో కోళ్లపరల నిర్మాణాలను తొలగించాలని ఇప్పటికే తీర్మానం చేసినప్పటికీ అమలు చేయకపోవడంతో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట గ్రామస్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు "సర్పంచ్ రాజీనామా చేస్తావా... కోళ్లపరల నిర్మాణాలను తొలగిస్తావా" అంటూ నినాదాలు చేస్తూ సర్పంచ్‌పై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా మాజీ



ఎంపీటీసీ సిలివేరు విష్ణు మాట్లాడుతూ, గ్రామంలో అక్రమంగా నిర్మించిన కోళ్లపరల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మొదట ఈ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చి, గ్రామసభలో వాటిని తొలగించాలని తీర్మానం చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజల అభిప్రాయాలను గౌరవించి వెంటనే అక్రమ కోళ్లపరలను తొలగించాలని, లేదంటే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నా కార్యక్రమంలో బీసీ ఉద్యమ నాయకులు కర్నాటి వెంకట్ గౌడ్, నడిమింటి శ్రీను,




నక్క తిరుపతయ్య, అలాగే మునుగాల శ్రీనివాస్ రెడ్డి, సిరగోని రవి, అంబళ్ల రవి గౌడ్, గోరిగే రమేష్, నడిమింటి రవి, ఐతరాజు రమేష్, అంబళ్ల రమేష్ గౌడ్, జిల్లా రాజు, గొడ్డటి నర్సింహా, పగిల్ల శేఖర్, మునుగాల నాగిరెడ్డి, ఒంటెద్దు నారాయణ, మునుగాల వెంకటరెడ్డి, బోడ వెంకటయ్య, పంతంగి మహేష్, నడిమింటి కృష్ణయ్య తదితరులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.అక్రమంగా నిర్మించిన కోళ్లపరలను వెంటనే తొలగించాలని, లేదంటే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని గ్రామస్థులు హెచ్చరించారు

## వాతావరణ మార్పులు, సుస్థిర వ్యవసాయంపై అవగాహన




**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 5:**వాతావరణ మార్పులతో పాటు సుస్థిర వ్యవసాయంపై సీఎస్ఐఆర్-ఐఐసీటీ(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్-ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ) విద్యార్థి బృందం గురువారం మండల పరిధిలోని పినపాక పట్టీనగర్, ఉప్పుసాక గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించింది. వాతావరణంలో వచ్చే మార్పులు, ప్రజల ఆరోగ్యంపై దాని ప్రభావం, సుస్థిర వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యతను బృందంలోని పీహెచ్ఎ విద్యార్థి సంపత్ రైతులు, ప్రజలకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ జరగాలంటే ప్లాసిక్కు అంతమొందించాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజలు పాటుపడాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అనంతరం అవగాహన కార్యక్రమానికి వచ్చిన రైతులు, గ్రామస్థులకు గుడ్డసంచులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ పద్మ, బానోత్ వెంకట్తో పాటు బృందంలోని పీహెచ్ఎ విద్యార్థులు దీప్తి, సంపత్, శ్రీలేఖ, ప్రవీణ్, గ్రామస్థులు దరావత్ శ్రీను, దోమల వీరబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి క్రమశిక్షణే జీవన రక్షణ

**- యువతను చైతన్యపరిచిన అవగాహన సదస్సు**



**వరంగల్ నేర విభాగం(ప్రజాదర్బార్ ప్రతినిధి)05మర్చి:** నగరంలోని సీకేఎం విద్యా సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన రహదారి భద్రత, సామాజిక బాధ్యతల అవగాహన సదస్సు విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని నింపింది. నిత్యం పెరుగుతున్న వాహన ప్రమాదాలను అరికట్టే క్రమంలో రాకపోకల విభాగ అధికారిణి కోడూరి సుజాత విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ నిబంధనల అతిక్రమణ వల్ల సంభవించే అనర్థాలను సోదాహరణంగా వివరించారు. మత్తు పానీయాలు సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రాణాపాయం, ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరించకపోవడం వల్ల సంభవించే ప్రాణనష్టం, నాలుగు చక్రాల వాహనాల్లో ఆసన పట్టీల ఆవశ్యకత గురించి లోతైన అవగాహన కల్పించారు. వేగం కంటే ప్రాణం మిన్న అని గుర్తు చేస్తూ మితిమీరిన వేగంతో ప్రయాణించడం వల్ల కలిగే విషాదాలను, వ్యతిరేక దిశలో వాహనాలు నడిపి తోటి ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెట్టడం నేరమని స్పష్టం చేశారు. కేవలం రహదారి క్రమశిక్షణే కాకుండా, విద్యా నిలయాల్లో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం, తోటి విద్యార్థులను వేధించడం వంటి దురాచారాలకు దూరంగా ఉండాలని, అటువంటి చర్యలు వ్యక్తిగత ఎదుగుదలతో పాటు సామాజిక ప్రశాంతతను దెబ్బతీస్తాయని హెచ్చరించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎనభై మందికి పైగా విద్యార్థులు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుంటామని, చట్టాల పట్ల గౌరవం పెంచుకుంటూ సమాజ హితం కోరే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతామని ప్రతిజ్ఞ చేశారు. విద్యావంతులుగా ఎదిగే క్రమంలో సంస్కారం, తోటి వారి పట్ల సహానుభూతి కలిగి ఉండటమే నిజమైన విద్య అని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణను ఆభరణంగా మార్చుకుని ప్రగతి పథంలో సాగాలని ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. క్రమశిక్షణ కలిగిన యువతతోనే ఆరోగ్యకరమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ గృహం నుండే ఈ మార్పును మొదలుపెట్టి చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు.




# ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి...పర్యావరణాన్ని పరిరక్షించండి

**-అంతర్జాతీయ గాంధీపథం, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి**



**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 5:**బూర్గంపహాడ్ మండలంలో విచ్చలవిడిగా జరుగుతున్న అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలని అంతర్జాతీయ గాంధీపథం, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు బూసిరెడ్డి శంకర్రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో సారపాక బ్రిడ్జి కింద, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, బుడ్డగూడెం, పాత పినపాక పట్టీనగర్, ఉప్పుసాక తదితర ప్రాంతాల్లో ఇసుక అక్రమ వ్యాపారం యధేచ్ఛగా సాగుతుందని, ఈ అక్రమ వ్యాపారంతో పాటు ఇసుక మాఫియాను అరికట్టడంలో ఇటు పోలీస్, రెవెన్యూశాఖలతో పాటు టీఎస్ఎండీసీ ఘోరంగా విఫలమైందని, దీంతో మండలంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొట్టినట్లవుతుందని మండిపడ్డారు. ప్రతిరోజూ ఆయా అనధికార ఇసుక ర్యాంపుల నుంచి వందల సంఖ్యలో లారీలు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక వ్యాపారం సాగుతుందని ఇంత జరుగుతున్న మండల అధికార యంత్రాంగం కనీసం కన్నెత్తి కూడా చూడటంలేదని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, ఇసుక మాఫియా ప్రశ్నించిన వారిపై దాడులకు సైతం దిగుతున్నారని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నా, ఇసుక మాఫియా ముఠాలుగా ఏర్పడి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నా సంబంధిత శాఖల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తూ చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. మరోపక్క నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి పనులను సైతం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని, ఇటీవల కాలంలో మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఊరచెరువు అభివృద్ధికై రూ.30లక్షలు నిధులు తెస్తే ఉపయోగించుకోకుండా అసమర్థతగా వ్యవహరించారని ఆరోపణ చేశారు. మండలవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ ఇసుక దందాపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, ఇసుక అక్రమార్కులపై పీడీ యాక్టు నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఈ ఇసుక దందాపై జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేస్తానని సాక్షాత్తు ముఖ్యమంత్రి దృష్టికి సైతం తీసుకువెళ్లనున్నట్లు బూసిరెడ్డి పత్రికాముఖంగా తెలిపారు.

## ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం అందించిన ఎన్ఆర్ఐ సతీష్ బిజినపల్లి

**పరిగి,మార్చి 05 (ప్రజాదర్బార్)**వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శివరామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రానైట్ నిమిత్తం ఒక లక్ష రూపాయలు ఎన్నారై సతీష్ బిజినపల్లి అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఘనపూర్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ విదేశల్లో ఉన్నప్పుడు కూడా తన దేశంలో తన ప్రాంతం ఆధ్యాత్మికంగా ముందుండాలని అందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన సతీష్ బిజినపల్లి ని అభినందించారు.



# రోబోటిక్స్‌లో ప్రతిభ చాటిన శ్రీ సాయి చైతన్య విద్యార్థులు..

**ప్రజా దర్బార్, పెద్ద శంకరంపేట్**పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్ విద్యార్థులు రోబోటిక్ టెక్నాలజీలో తమ ప్రతిభను ప్రదర్శించి అందరి ప్రశంసలు పొందారు. కాలానికి అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేస్తున్న ఈ విద్యాసంస్థ మరోసారి ప్రత్యేకతను చాటుకుంది. పాఠశాల విద్యార్థులు రూపొందించిన రోబోటిక్ నమూనాలను పెద్ద శంకరంపేట మండల ఎం.ఈ.ఓ వేణు శేఖర్ పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాన్ని చూసి ఆయన అభినందనలు తెలిపారు. విద్యతో పాటు భవిష్యత్ తరానికి అవసరమైన సైన్స్, టెక్నాలజీపై చిన్న వయసులోనే అవగాహన కల్పించడం గర్వకారణమని పేర్కొన్నారు. రోబోటిక్స్ ద్వారా విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం పెరుగుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. ఇలాంటి ఆధునిక విద్యా విధానాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రపంచ స్థాయి సాంకేతిక పరిజ్ఞానాన్నిఅందిపుచ్చుకుంటారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను అభినందించిన ఎం.ఈ.ఓ వేణు శేఖర్, భవిష్యత్తులో మరిన్ని సాంకేతిక ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో...... స్కూల్ కరస్పాండెంట్ ఉ స్కూల్





మేనేజింగ్ గంగాధర్ గౌడ్ మరియు భూమేష్ గౌడ్ తో పాటు రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశం.. సీతారామారావు దేశ్పాండే సాయి చైతన్య ఉపాధ్యాయులు.మరియు విద్యార్థులు పేరెంట్స్ కూడా పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్‌లో సేంద్రియ ఎరువు తయారీ కేంద్రం తనిఖీచేసిన

## - సర్కిల్ కమిషనర్ సృజన





**రాజేంద్రనగర్ మార్చి 05 (ప్రజాదర్బార్)**నార్సింగి సర్కిల్ 45 పరిధిలోని సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని సర్కిల్ కమిషనర్ సృజన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న పనితీరు, నిర్వహణ విధానాలను పరిశీలించి అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియను పరిశీలించిన ఆమె, కేంద్రంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. నగర పరిశుభ్రతలో భాగంగా సేంద్రియ వ్యర్థాలను సక్రమంగా వినియోగించి ఎరువుగా తయారు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ బక్వాడే,డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, డీఈ సంజయ్,ఏఈ సంతోష్‌తో పాటు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తపాస్పల్లి డ్యాం నుండి కొండపాక మండలానికి డి ఫోర్ కెనాల్ ద్వారా నీటి విడుదల





**కొండపాక (ప్రజాదర్బార్) మార్చి 05:**తపాస్పల్లి డ్యాం నుండి కొండపాక మండలంలోని పలు గ్రామాలలోని చెరువులకు డి ఫోర్ కెనాల్ ద్వారా నీటి సరఫరాకు అంతరాయంగా ఉన్న పూడిక మట్టి మరియు అనేక కలుపు మొక్కలు ఇబ్బందికరంగా ఉందని రైతులు అనంతుల ప్రశాంత్ కి చెప్పగా అడిగిన వెంటనే, రైతులకు కెనాల్ మట్టి పూడికతీతకు కావలసిన హిటాచిని మూడు రోజుల నుండి తన సొంత డబ్బులతో హిటాచి కెనాల్ వద్దకు తెప్పించి మండుటెండను సైతం లెక్కచేయకుండా పూడికతీతకు సహకరించారు. అలాగే డి ఫోర్ కెనాల్ నుండి రావలసిన నీరు ఆగిపోవడంతో డిఈతో మాట్లాడి తపస్పల్లి డ్యాం నుండి నీటిని కొండపాక మండల రైతులకు కాలువ ద్వారా రావలసిన నీటిని అనంతుల ప్రశాంత్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అనంతుల సంజయ్ కృష్ణ,బొద్దుల తిరుపతి ,రేపాక స్వామి (హిటాచి), ఆరుట్ల కనకరాజు, పోయిల శ్రీనివాస్,బై రోజు నరసింహ చారి, గణపురం రాజు, రమేష్ , కిషన్, దబ్బేట పోశయ్య మరియు పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చేస్తాం

## - మున్సిపల్ చైర్మన్ పందిరి గీత

**చిట్యాల మార్చి 05 (ప్రజాదర్బార్)**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులను అభివృద్ధి చేస్తామని మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్ తెలిపారు. ఈ నెల 6 నుండి జూన్ 12వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వివిధ వార్డులలో నిర్వహించే కార్యక్రమాల గూర్చి మున్సిపాలిటీ చైర్మన్ అధ్యక్షతన కౌన్సిలర్ల సమక్షంలో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అన్ని వార్డులలో పారిశుద్ధ్యము, నీటి సరఫరా,వీధి లైట్ల నిర్వహణ,అలాగే కార్యాలయంలోని పెండింగ్ ఉన్న ఫైల్స్ క్లియర్ చేయాలని సిబ్బందిని ఆదేశించడం జరిగింది. శుక్రవారం 12వ వార్డులోని ప్రభుత్వ పాఠశాల భవనం వెనక కాలనీలో నిర్వహించడం జరుగుతుందని సందర్భంగా



తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీ లక్ష్మీ సైదులు, కమిషనర్ దండు శ్రీను, కౌన్సిలర్లు ఏర్పుల పరమేష్,కోనేటి ఎల్లయ్య, కుక్కల మోహన్,దేశపాక లతా రాజేష్, బొబ్బిలి సందీప రాంరెడ్డి,షబానా అజీమ్ లు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతి సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి......

## - జిల్లా అదనపు ఎస్పీ మహేందర్.....



**మెదక్ ప్రతినిధి..... మార్చి 5:( ప్రజా దర్బార్ )** ప్రజలు శాంతి సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ వెల్లడించారు. గురువారం నాడు మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోనిశ్రీ బాగలాంబిక దేవి శక్తి పీఠాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూశివంపేట్ గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ బాగలాంబిక దేవి శక్తి పీఠాన్ని భక్తిశ్రద్ధలతో దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు



అమ్మవారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని అన్నారు . ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు సాదరంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు శాంతి, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివంపేట్ ఎస్ఐ మధుకర్ రెడ్డి, శివంపేట్ సర్పంచ్, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గద్దర్ విగ్రహా ఆవిర్భావ సభను జయప్రదం చేయాలి

## - మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

**కల్వకుర్తి మార్చి 5(ప్రజాదర్బార్)**కల్వకుర్తి పట్టణంలో మార్చి 8న ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం జయప్రద చేయాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనందకుమార్ పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని తన నివాసంలో గురువారంసాయంత్రం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులతో కలిసి కరపత్రాలు ఆవిష్కరించారు . ఈ సందర్భంగా రత్నమాల ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. మార్చి 8న జరిగే గద్దర్ విగ్రహ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ గద్దర్



అభిమానులకు పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఆవిష్కరణ కమిటీ చైర్మన్ లక్ష్మణశర్మ ,జేఏసీ చైర్మన్ ఆయిల్ సదానంద గౌడ్, బొజ్జన్న, గోపాల్, సంజీవ, రజిత, నర్సింహులు , పడకంటి వెంకటేష్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభకు నామినేట్ అయిన వేం నరేందర్ రెడ్డి

## - శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి

**రాజేంద్రనగర్ మార్చి 05 (ప్రజాదర్బార్)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసిన సందర్భంగా చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, మణికొండ కాంగ్రెస్ పార్టీకి చెందిన 127,128 డివిజన్ల సీనియర్ నాయకులు జితేందర్ మెరుగు, కిరణ్ కుమార్,షేక్ హాజీ,కాటం శ్రీధర్,తదితరులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..వేం నరేందర్



రెడ్డికి ఉన్న రాజకీయ అనుభవం, పరిపాలనా పరిజ్ఞానం రాజ్యసభలో రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు ఎమ్మెల్యే గండ్ర





**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి5.** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరాస్యానికి ప్రతీకా అని ఎమ్మెల్యే అన్నారు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీకను సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు అన్ని మతాలు చెప్పేవి ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో ఉండాలన్నారు. అనంతరం ఈ మసీదుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిటివో సంధాని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ ఆడిట్ సమావేశంలో ఉద్రిక్తత

## - ఉపాధి హామీలో 19 పనులకు 50 లక్షల నిధులు

## - పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఉపాధి హామీ ఆడిట్ సమావేశాన్ని నిర్వహించిన వైనం

**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**అన్నారంలో ఉపాధి హామీ పనులపై గ్రామపంచాయతీ ఎదుట సమీక్ష సమావేశం జరుగుతుండగా కాంగ్రెస్ ,బిఆర్ఎస్ నాయకుల మధ్య మాటలతో,తూటాలు పెరిగి,ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో 2024బి25 గాను ఉపాధి హామీ పనులపై,సమీక్ష సమావేశాన్ని సోషల్ ఆడిట్ డిఆర్పి ప్రకాష్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో గ్రామపంచాయతీ సమీపంలో గతంలో రాళ్లు, వైర్లతో చుట్టిన ఖాళీ స్థలన్ని, సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది, జిల్లా డీపీఓ ఆదేశాల మేరకు తొలగింపు ప్రక్రియ జరుగుతుండగా,కాంగ్రెస్ నాయకులు,టిఆర్ఎస్ నాయకుల మధ్య మాటలతో, తూటాలు పెరిగాయి. దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి, ఇరువురిని శాంతింప చేసి సమీక్ష సమావేశాన్ని కొనసాగించారు. జిల్లా నుండి అధికారులు వచ్చి చర్యలు తీసుకునేదాకా ఎవ్వరు ఈ స్థలంపై కొట్లాడవద్దని పోలీసులు హెచ్చరించారు. మొత్తం గ్రామములో 19 ఉపాధి హామీ పనులకు గాను, సుమారు 50 లక్షలు వెచ్చించినట్లు అధికారులు తెలిపారు. ఈ పనుల్లో కొన్ని అవకతవకలు ఉన్నాయని, చేయని పనులకు, చేయని సంతకాలకు డబ్బులు తీసుకున్నట్లు, నమోదు చేసినట్లు అధికారి తెలిపారు. దీనితో ప్రభుత్వ ఆదాయానికి గండి పడే అవకాశం ఉందని, జరిగిన సంఘటనపై,



జిల్లా డిఆర్డిఏ అధికారులకు తెలుపనున్నట్లు అధికారి పేర్కొన్నారు. గ్రామంలోని ప్రజా సమస్యలను గాలికి వదిలి, ఇరువర్గాలు, స్థలంపై కొట్లాడం, విడ్డూరంగా ఉందని, ప్రజలు వాపోయారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మండల, జిల్లా అధికారులతో మాట్లాడి గ్రామంలో ఎక్కువ మంది కూలీలకు ఉపాధి హామీ పనులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ కవిత,వార్డు మెంబర్లు బింగి వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్,వార్డు మెంబర్లు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో విద్యార్థులు వత్తిడికి గురికావద్దు

## -జిల్లా విద్యాశాఖాధికారిణి నాగలక్ష్మి

**బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మార్చి 5:**త్వరలో జరగనున్న పదవతరగతి పరీక్షల్లో విద్యార్థులు వత్తిడికి గురికావద్దని జిల్లా విద్యాశాఖాధికారిణి నాగలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం తరగతి గదిలో పదవతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. పదవతరగతి పరీక్షలు విద్యార్థి తలరాతను మార్చుతాయని, విద్యార్థులు ఇప్పటివరకు చదివిన పాఠ్యాంశాలు మననం చేసుకుని పరీక్షల సమయంలో వత్తిడికి గురికాకుండా ఎంతో ప్రశాంతతతో వ్యవహరించాలని, పరీక్షలు




రాసేటప్పుడు భయం లేకుండా మానసిక వత్తిడి పడకుండా చూసుకోవాలన్నారు. పది పరీక్షల్లో విద్యార్థులు ప్రతిభ కనబర్చి గ్రామానికి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షిస్తూ పది విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. పాఠశాల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉన్నాయని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసులకు సూచన

## - చేవెళ్ల జోన్‌లో అమెజాన్ డేటా సెంటర్ భద్రతపై డీసీపీ సమీక్ష

**చేవెళ్ల, మార్చి 05(ప్రజాదర్బార్ ):** వ్యవస్థ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఫ్యూచర్ సిటీ డీసీపీ యోగేష్ గౌతా పేర్కొన్నారు. చేవెళ్ల జోన్ పరిధిలోని అమెజాన్ డేటా సెంటర్‌ను ఆయన బుధవారం జోన్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. డేటా సెంటర్‌లో అమల్లో ఉన్న భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, ప్రవేశ--నిష్క్రమణ విధానాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ, సిబ్బందితో సమావేశమై విధుల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ప్రజలకు మెరుగైన




సేవలు అందించే దిశగా అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. చేవెళ్ల జోన్ పరిధిలో చట్టం సువ్యవస్థ పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు కొనసా గుతున్నాయని ఈ సందర్భంగా తెలిపారు.

# పండగ వాతావరణంలో ప్రజాపాలన

- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల నిర్వహణ
- ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



**ములుగు ప్రతినిధి,మార్చి 05(ప్రజాదర్బార్):**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాలను ములుగు జిల్లాలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ, పండగ వాతావరణం లో నిర్వహించాలని గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రీకారం చుట్టిందని,దీనిలో భాగంగా అన్నిశాఖల అధికారులు శ్రద్ధ తో సమన్వయం తో పని చేయాలని అన్నారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు కీలక సూచనలను చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో క్లీన్‌లినెస్ మెయింటైన్ చేయడం,. అన్ని ఫైల్స్ ని ఈ-ఆఫీస్ కి తీసుకురావడం, అన్ని గ్రామాలలో క్లీన్‌లినెస్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, వారం రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ పథకాల పై, ప్రజా ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తామని, ప్రజల ఆరోగ్య దృష్ట్యా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణుల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు చేపడతామని ఈ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శుక్రవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా అధికారులకు సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేయనున్నారని అధికారులు హాజరు కావాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్





**జగిత్యాల ప్రతినిధి మార్చి 05 (ప్రజా దర్బార్)** జగిత్యాల జిల్లా మెట్‌పెల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించి, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణానికి ఉపయోగిస్తున్న ఇటుకలు, ఇసుక, సిమెంట్ వంటి సామగ్రి ధరలు మరియు వాటి నాణ్యతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సూచించారు. నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. ఈ పరిశీలనలో హౌసింగ్ అధికారి పీడీ ప్రసాద్, మెట్పల్లి ఎంపీడీవో వెల్లుల్ల సర్పంచ్ గూడూరు తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# రామక్కపేటలో రామయ్య విగ్రహ ప్రతిష్టకు ముస్తాబు అవుతున్న రామ మందిరం



**దుబ్బాక మార్చి 05 (ప్రజాదర్బార్)**సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం రామక్కపేటలో రమ్యామనోహరంగా శ్రీ సీతారామచంద్ర లక్ష్మణ, ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చెర్మన్ సుంకోజ్ మనోజ్ చారి పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని శ్రీ సీతారామచంద్ర, లక్ష్మణ,ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా రామ మందిరం ముస్తాబు అవుతున్నది. ప్రతిష్ట కార్యక్రమాలు మార్చ్ 06 శుక్రవారం గణపతి పూజలు మొదలుకొని వివిధ దేవత పూజలు అవాహన అగ్ని ప్రతిష్ట,జాలాది వాసము, శిలా మూర్తులకు విశేష అభిషేకములు వివిధ పూజ హోమాలు ,07శనివారం నాడు ఉపనిషత్తు పారాయణం, యజుర్వేద విశ్వకర్మ సూక్త పారాయణం, స్థాపిత మంట పూజా హోమాలు, మంగళహారతి మంత్ర పుష్పం ఆశీర్వచనములు తీర్థ ప్రసాదములు నిర్వహించనున్నారు. చివరి రోజు 08 ఆదివారం నాడు ఆదిత్య భగవానుని అనుగ్రహం కొరకు ప్రత్యేక క్రియలు అలాగే లక్ష్మీ స్వరూపిణి సాధ్వి మాత సీతాదేవి ఆశీర్వాదం కొరకు సామూహిక కుంకుమార్చన స్వస్తిశ్రీ నిత్యావసు నామ సంవత్సర పాల్గొన బహుళ పంచమి స్వాతి నక్షత్ర యుక్త వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ఉదయం 11 నిమిషాలకు శ్రీసీతరామచంద్ర భగవానుని యంత్ర శిలా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ చేర్మెన్, మెంబర్లు మాట్లాడుతూ ఈ రామాలయ నిర్మాణం గత 13 సంవత్సరాల క్రితం మొదలు పెట్టడం జరిగిందని ఈ నిర్మాణంకు గ్రామ అన్ని కులాల పెద్దల ఐక్యమత్యంతో నిర్మాణానికి స్థల దాతల సహకారం, అలాగే దాతల సహకారంతో రామాలయ నిర్మాణం కొనసాగుతుందాన్ని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణనికి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ కొండా డాక్టర్ విటోభ,మాజీ సర్పంచ్ రాచకట్ల మైసరాజు,పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి పురంలో వైభవంగా శ్రీశ్రీ పోచమ్మ దేవాలయం 8వ వార్షికోత్సవం

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి
- మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్





**రాజేంద్రనగర్ మార్చి 05 (ప్రజాదర్బార్)**అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలర్దేవపల్లి డివిజన్, పద్మశాలి పురంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయ 8వ వార్షికోత్సవం గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా తెల్లవారుజాము నుంచే అమ్మవారికి విశేష అభిషేకాలు, అలంకరణలు చేశారు. లోక కల్యాణార్థం అర్చకుల ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని,అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ వేడుకలకు మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్ ముఖ్య ఆహ్వానితులుగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పోచమ్మ అమ్మవారి కృపతో ఈ ప్రాంత ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో వర్ధిల్లాలని కోరారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

- ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి
- ఆర్.వి.ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి





**మేడిపల్లి,మార్చి05(ప్రజాదర్బార్) :** విద్యార్థులు లక్ష్యశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. బోడుప్పల్ సర్కిల్ 9వ డివిజన్ మేడిపల్లి,10వ డివిజన్ పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆర్.వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లతో పాటు పెన్నులు,పెన్సిల్స్,స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే తొలి మెట్టని,పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని ఆయన తెలిపారు. పరీక్షల పట్ల భయం వీడి పూర్తి ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. పేద విద్యార్థులకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఆర్.వి ఫౌండేషన్ ద్వారా ఈ చిన్న సహాయం అందిస్తున్నామని, భవిష్యత్తులో విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు.?ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు సాధించి, తమ తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ మజర్, బర్రె నాగరాజు,శరత్ గౌడ్,ప్రభంజన్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహణ



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 5.** భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌ను 6 నుండి 8వరకు నిర్వహించనున్నట్లు ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 194 మంది పోలీస్ సిబ్బంది పాల్గొననున్నారు. పోలీసుల కోసం ట్రాక్ ఈవెంట్స్‌తో పాటు క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు పురుషులు మరియు మహిళల విభాగాల్లో నిర్వహించబడనున్నాయి. నిత్యం విధులు నిర్వహిస్తూ ఒత్తిడికి గురవుతున్న పోలీస్ సిబ్బందికి మానసిక ఉల్లాసం కలిగించడం, ఒత్తిడిని తగ్గించడం, శారీరక దృఢత్వం పెంపొందించడం ఈ క్రీడా పోటీల ప్రధాన ఉద్దేశ్యాలలో ఒకటి. అలాగే పోలీస్ సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, పరస్పర సమన్వయం పెంపొందించడమే ఈ స్పోర్ట్స్ మీట్ ముఖ్య లక్ష్యం. జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం కింద జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులను ఆహ్వానిస్తూ వారికి వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. గెలిచిన జట్లకు షీల్డ్‌లతో పాటు నగదు బహుమతులు ఇవ్వబడతాయి. గ్రామీణ ప్రాంతాల యువతను భాగస్వామ్యం చేయించడం ద్వారా పోలీస్-ప్రజల అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# ధరణి కాలనీ విద్యుత్ సమస్యలకు పరిష్కారం

- 315 కె.వి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులు
- కృతజ్ఞతలు తెలిపిన తుంగతుర్తి రవి



**మేడిపల్లి,మార్చి05(ప్రజాదర్బార్) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని 9వ డివిజన్ మేడిపల్లి ధరణి కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు చెక్ పెట్టారు. కాలనీ వాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పాత ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త 315 కె.వి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హబ్సిగూడ సర్కిల్ ఎస్.ఈ.వెంకన్న,కీసర డి.ఈ.లింగయ్య, ఘట్కేసర్ ఏ.డి.ఈ.విజయ్ కుమార్,నారపల్లి ఏ.ఈ ప్రదీప్ కుమార్,పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్.వి.ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ధరణికాలనీలో ఎదురవుతున్న విద్యుత్ సమస్యలపై తక్షణం స్పందించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన విద్యుత్ శాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో కాలనీలో లో-వోల్టేజ్ సమస్యలు తొలగి నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మనిరాం నాయక్,ధరణి కాలనీ అధ్యక్షులు చంద్రశేఖర్ చింతం,జనరల్ సెక్రటరీ, భీమిడి శ్రీనివాస్ రెడ్డి,చంద్రశేఖర్ నాయక్, అసోసియేషన్ సభ్యులు సరిత,కృష్ణ రెడ్డి, జయశ్రీ రెడ్డి, శ్రీనివాస్,శ్రవణ్,యాదవ రెడ్డి,తిరుమల్ రెడ్డి, యాదగిరి,కాలనీ వాసులు,విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులకు పునాది పదవ తరగతి పరీక్షలే...

- న్యాయవాది పంద్రం శంకర్






**బోథ్ ప్రజాదర్బార్ మార్చ్ 5:**నేరేడిగొండ మండలంలోని లఖంపూర్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న బోథ్, కుంటాల, మేడిగూడ, మడగూడ, లఖంపూర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినుల కోసం ఐటీ డిఏ ఉట్నూర్ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి హాజరైన బోథ్ న్యాయవాది పంద్రం శంకర్ మాట్లాడుతూ పదవ తరగతి నుంచే ఉన్నత విద్యపై దృష్టి పెట్టాలని సూచించారు. కెరీర్ గైడెన్స్ ద్వారా విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయని, ఈ రోజు నుంచే తాము భవిష్యత్తులో ఏమి కావాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలని అన్నారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే మనం అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయిగూడ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్రం భాస్కర్, జాతర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రెడ్డి, బోథ్ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆత్రం శంకర్, తోడషం భూమన్నతో పాటు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత ఆధ్వర్యంలో

- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహానికి హాజరైన మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు మరియు భట్టి విక్రమార్క అభిమానులులి



**మధిర మార్చి 05 ప్రజా దర్బార్ ప్రతినిధి**నేడు డిప్యూటీ సీఎంలి లిమల్లు బట్టి విక్రమార్కలి లికుమారుడులిూర్య విక్రమాదిత్య వివాహం హైదరాబాదులో ఘనంగా జరిగిందిలి. లిఈ వివాహానికి మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత రామనాదం ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు మరియు మల్లు బట్టి విక్రమార్క అభిమానులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారులి.

# బీఆర్ఎస్‌లో చేరిన చిన్నగోల్కొండ నాయకులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్ మార్చి 05(ప్రజాదర్బార్)**జీహెచ్ఎంసీ 118 శంషాబాద్ డివిజన్ నాయకుడు రాచమల్ల జయసింహ ఆధ్వర్యంలో చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి చేతుల మీదుగా వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నగోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ, పాక్స్ మాజీ డైరెక్టర్ రామగళ్ల జంగయ్యతో పాటు ఆయన అనుచరులు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేస్తూ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్తిక్ రెడ్డి మాట్లాడుతూ..గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తూ ప్రజలకు పార్టీ సేవలను మరింత చేరవేయాలని పిలుపునిచ్చారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com